# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 10 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 14







# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**– 62 చెక్కులకు గాను రూ.25.13 లక్షలు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**– నేటి వరకు 4117 లబ్దిదారులకు రూ.17.96 కోట్లు పంపిణీ**

**ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో)** : వివిధ అనారోగ్య కారణాలతో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో చికిత్స అనంతరం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను గురువారం వీడీఓస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా చెక్కులను అందజేశారు.మొత్తం 62 మందికి గాను రూ.25.13 లక్షల విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. నేటి వరకు 4117 మంది లబ్ధిదారులకు గాను రూ.17.96కోట్ల విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ శ్వేత, వైస్ ఛైర్మన్ అఫ్జల్, ఆర్జేసీ కృష్ణ, వీరు నాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# కుటుంబ పాలన రోజులు దగ్గరపడ్డాయి

**– డోర్నకల్లో అధికారనాయకుల దందాలు**

**– మరిపెడ రోడ్ షోలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**

**మరిపెడ, ఫిబ్రవరి 09(మనం న్యూస్):** తెలంగాణ రాష్టంలో కేసీఆర్ కుటుంబ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని, అటు కేంద్రంలో ఇటు రాష్టంలో ప్రజాస్వామ్యం కూనీ అవుతుందని, త్వరలోనే రాష్టంలో డోర్నకల్లో నియోజికవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన చేపట్టిన హాత్సే హాత్ మిలావో జోడ్ యాత్ర గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో అమరుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణ దగ పడ్డదని, ఉద్యమ కారులకు తెలంగాణలో ద్రోహం జరిగిందన్నారు. అసెంబ్లి సాక్షిగా తండ్రి కొడుకులు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించటంలో ఈ ప్రభుత్వం విపలమైంది. దీంతో అప్పులు తెచ్చి పెట్టుబడుల 14లో...



# జీపీసీకి బీఆర్ఎస్ డిమాండ్

**– గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎంపీల నిరసన**

**– వాస్తవాలు ప్రజల ముందుంచాలి : నామ డిమాండ్**

**ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో)** : అదానీ అంశంపై ఆరో రోజు కూడా పార్లమెంట్ ఉభయ సభలు బీఆర్ఎస్ ఎంపీల ఆందోళనతో హోరెత్తాయి. తక్షణమే సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి, కేంద్రం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బీఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేశారు. కేంద్రం వైఖరికి నిరసనగా ఉభయ సభలను బహిష్కరించిన అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు నాయకత్వంలో పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఆమ్ ఆద్మీ ఎంపీలు కూడా ప్లకార్డులు పట్టుకుని ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ఎంపీలనుద్దేశించి మాట్లాడుతూ అదానీ వ్యవహారంపై జేపీసీ దర్యాప్తు చేపట్టి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కేంద్రాన్ని కోరారు. ఆరు రోజులుగా బీఆర్ఎస్ ఎంపీలు దేశ ప్రజలకు సంబంధించిన కీలక అంశంపై చర్చ జరపాలని కోరుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. కోట్లాది మందికి సంబంధించిన కీలక అంశంపై చర్చ జరపాలని, విచారణకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేయాలని కోరుతూ నిరసన తెలియజేస్తున్నా కేంద్రానికి పట్టడం లేదన్నారు. ఈ అంశంలో కేంద్రం ఎందుకు భయపడి, వెనక్కిపోతుందో అర్ధంకావడం లేదన్నారు. ఏమి లేకపోతే ఎందుకు సభలో ఆదానీ అంశాన్ని చర్చించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి, పార్లమెంట్ ఉభయ సభల్లో అదానీ అంశాన్ని చర్చించి, ప్రజల్లోని అనుమానాలను నివృత్తి చేయాలని నామ డిమాండ్ చేశారు. ఎంతో మంది పేదలు కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎల్ఐసీ, బ్యాంకుల్లో తమ పిల్లల చదువులు కోసం, పెళ్ళిళ్లు, ఇతర అవసరానికి దాచుకున్నారని, ఇప్పుడి సంక్షోభం వల్ల వారంతా తీవ్ర భయాందోళనలు చెందుతున్నారని నామ అన్నారు. వాస్తవాలు దేశ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని నామ పేర్కొన్నారు.



# నేడు కామేపల్లిలో రేవంత్ రెడ్డి యాత్ర

**– హాత్ సే హాత్ యాత్రను విజయవంతం చేయాలి**

**– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**– రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ**

**– రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి**

**ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో)** : టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రారంభించిన హత్ సే హత్ యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో నేరుగా ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఈ నెల 6 వ తారీఖున మేడారం సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుండి పాదయాత్రను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం పూర్తి చేసుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలానికి 6లో...

# భద్రాద్రి ఆడబిడ్డపై ప్రభుత్వ వివక్ష

**– క్రికెట్ క్రీడాకారిణి త్రిషకు ప్రభుత్వం తరపున దక్కని గౌరవం**
**– రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన త్రిష**
**– రూ. 2 కోట్లు నగదు, ఇంటి స్థలం, తండ్రికి ఉద్యోగం కల్పించాలని భద్రాద్రి వాసుల ఆకాంక్ష**





**భద్రాచలం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన క్రికెట్ క్రీడాకారిణి గొంగిన త్రిష. అంతటి ఖ్యాతిని తీసుకువచ్చిన త్రిష కు తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారులు తమ క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే నగదు, స్థలం తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన సందర్భాలు గతంలో అనేకం చూసాం. త్రిషకు మాత్రం అలాంటి గౌరవం దక్కలేదని జిల్లా వ్యాప్తంగా క్రికెట్ క్రీడాకారుల నుంచి వినిపిస్తున్న మాట. ఎందరో క్రీడాకారులను నగదు ప్రోత్సహంతో పాటు అనేక అవకాశాలు కల్పిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు. త్రిష విషయంలో మాత్రం అవేమి జరిగిన దాఖలాలు లేవు. కారణం త్రిష పుట్టి పెరిగింది భద్రాచలం . ఒక్కటే త్రిష కు తెలంగాణ ప్రభుత్వం నుంచి దక్కాల్సిన గౌరవం దక్కలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ కు మొదటి నుంచి భద్రాచలంపై వివక్ష చూపిస్తూనే ఉన్నారు . ఎంతలా అంటే దేశం కోసం అహర్నిశలు కఠోర శ్రమలను సైతం భరిస్తూ, శిక్షణ పొంది జాతీయస్థాయిలో క్రికెట్ క్రీడలో అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారిని త్రిష విషయంలో కూడా అదే జరిగింది. ఇదే వేరే ప్రాంతానికి చెందిన అమ్మాయి అయితే ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులు తో సహా మొత్తం నగరంలో కాలు పెట్టగానే భారీ ఊరేగింపులు, పూల జల్లులు ,భారీ ఎత్తున నగదు,పుష్కారాలు అందించే ప్రభుత్వం. భద్రాచలం పట్టణానికి చెందిన ఆడబిడ్డ అవడం వలనే త్రిషకు ప్రభుత్వం నుంచి దక్కాల్సిన ప్రభుత్వ గౌరవ మర్యాదలు దక్కలేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హోదాలో ఉండి. ప్రాంతాలను బట్టి క్రీడాకారులను కూడా గౌరవించుకోకపోవడం నిజంగా ప్రతి క్రీడాకారున్ని అవమానించినట్టునని క్రీడ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు ఎలా ఉందంటే మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎయిర్ పోర్ట్ కి సాదా సిదాగా ఒక్క పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు అందజేశారు. తర్వాత మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కూడా తన కార్యాలయంలో పుష్పగుచ్చం ,శాలువా తో మాత్రమే సత్కరించారు. ఈ రెండు సంఘటనలు బట్టే తెలుస్తుంది భద్రాచలం ఆడబిడ్డకు ఎలాంటి గౌరవం దక్కిందో. త్రిష సాధించి విజయాన్ని గుర్తు చేసుకుంటూ, రాబోయే కాలంలో దేశానికి మరిన్ని విజయాలు సాధించడంలో కీలక భూమిక పోషిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి క్రీడాకారిని త్రిషకు తెలంగాణ ప్రభుత్వం రెండు కోట్ల నగదు, ఇంటి స్థలం ,తండ్రికి ఉద్యోగం అవకాశాలు కల్పించి గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వాలీబాల్ కిట్లను అందజేసిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని స్థానిక దొంతికుంట, గౌడ బజార్,నందు గల యువత వాలీబాల్ కిట్లు కావాలని అదే బజారుకి చెందిన డేరంగులా శ్రీనుని కోరగా శ్రీను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు మేనల్లుడి తాటి ప్రదీప్ చంద్రా దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే సూచనలు మేరకు రెండు వాలీబాల్ కిట్లను స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి. శ్రీరామమూర్తి చేతుల మీదుగా క్రీడా కారులకు అందించటం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ యువత అన్ని రంగాలతో పాటు క్రీడా రంగంలో కూడ రాణించి అశ్వారావుపేట మండలానికి మంచి పేరు తీసుకు రావాలనే ఉద్దేశంతో అశ్వారావుపేట నియోజక వర్గ శాసన సభ్యులు మచ్చా నాగేశ్వరరావు, ఈ వాలీబాల్ కిట్లాని అందజేస్తున్నారు అనీ,అలాగే యువకులకు వాలీబాల్ వల్ల మంచి మానసిక ఉత్సాహం ఏర్పడుతుందని, ఆయన అన్నారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ,నియోజక వర్గ అభివృద్ధి కి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు రాజేష్, మండల నాయకులు, టప్రకాష్ రావు,తాడేపల్లి రవ్వి,టట పార్టి టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, ఊట్లపల్లి సర్పంచ్ సాధు జ్యోత్స్న భాయి, నార్లపాటి రాములు,గంధం వేంకటేశ్వర రావు,తాళం సూరి, బాణాల నారాయణ,సోమని రమేశ్,డేరంగులా శ్రీను, బన్ను,యువకులు పాల్గొన్నారు.

## రైతులంతా ఆయిల్‌పామ్ సాగు చేయాలి : జెడ్పీటిసి




**దమ్మపేట, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో గురువారం పట్వారిగుడెం రైతు వేదిక నందు తెలంగాణ ఆయిల్ పామ్ అవగాహన సదస్సులో దమ్మపేట జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు ప్రతి ఒక్క చిన్న సన్న కారు రైతులు మిగిలి ఉన్న భూమిలో కూడా పామాయిల్ మొక్క నాటి భవిష్యత్తులో లాభసాటి రైతుగా కుటుంబం సుఖ సంతోషాలతో వెలగాలని ఆయిల్ ఫామ్ ఫీల్ ఆఫీసర్ని కలిసి ప్రతి ఒక్కరు అప్లై చేసుకుంటే మొక్కలు వచ్చేలా కృషి చేస్తానని జడ్పిటిసి హామీ ఇచ్చారు వారితో తెలంగాణ ఆయిల్ ఫామ్ డైరెక్టర్ కొయ్యల అచ్యుత్ రావు ఎంపీపీ సోయం ప్రసాద్ ఏడీ అఫ్జల్ బేగం ఆయిల్ ఫెడ్ మేనేజర్ బాలకృష్ణ డీహెచ్ఎస్ మరియన్న ఏఓ చంద్రశేఖర్ రెడ్డి చెలికాని సూరిబాబు బుద్దే కోటేశ్వరరావు చెలికాని భాస్కరరావు సర్పంచ్ మొగిలి అంజలి ఎంపీటీసీ కమల ఉప సర్పంచ్ రెడ్డి మళ నాగయ్య రైతులు బొల్లి కొండ నాగేశ్వరరావు కురం అర్జున్ రావు ఇనుగంటి మోహన్ రావు మల్లెంపల్లి నారాయణరావు దొడ్డాకుల రామకృష్ణ దూపకుంట్ల సాయిబాబు చెలికాని నారాయణరావు రైతు క్లస్టర్ లో ఉన్న రైతులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోతాం

**– బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు**



**మధిర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** ఈ నెల 10వ తేదీ నుండి 25వ తేదీ వారికి జరిగే స్ట్రీట్ కార్నర్ (వీధి సవ రావే శాలల్లో ) కార్యక్రమాన్ని మధిర నియోజకవర్గం లో అన్ని శక్తి కేంద్రాల్లో విజవంతం అయ్యేవిధంగా కార్యకర్తలకు కృషి చేయాలని,ప్రతి శక్తి కేంద్రం లో ప్రధాని నరేంద్రమోడీ సంక్షేమ పథకాలను తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచాలాన్ని, రాష్టంలో కుటుంబ, అవినీతి పాలన పై ప్రజలకు అవగాహనా కల్పించాలని, పార్టీ సంస్థగత నిర్మాణంలో బాగంగా బూత్ కమిటీల నిర్మాణం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని. శుక్రవారం నిదానపురం గ్రామంలో జరిగే స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ను విజయవంతం చేసేందుకు బిజెపి నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికారం ప్రతినిధిరామిశెట్టి నాగేశ్వరావు,పట్టణ అధ్యక్షులు, పాపట్ల రమేష్, మండల్ ఉపాధ్యక్షులుపెరుమాళ్ళపల్లి మోహనరావు, రమేష్, ఎస్.కె జానీ, ప్రభాకర్, ప్రకాష్, దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీలో ఆదివాసి యువకుడు ఎంపిక



**దమ్మపేట, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన బిడ్డ శ్రీ పెనుబల్లి సాగర్ కి ప్రముఖ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో పీహెచ్డీ యానిమల్ బయాలజీ సీటు వరించింది.తండ్రి పెనుబల్లి రామదాసు కిచెన్ హెల్పర్ గా పనిచేస్తున్నారు. సాగర్ స్థానిక దమ్మపేట గిరిజన గురుకుల పాఠశాలలో విద్యానాభ్యసించి, తదుపరి శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పూర్తిచేసి,వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసారు. తనకున్న పరిశోధన ఆసక్తి తో ఇప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 3వ ర్యాంకు సాధించి తనకున్న మేధస్సుతో పరిశోధన రంగంలో తను చేసే పరిశోధన భాగంగా ప్రత్యుత్పత్తి జీవశాస్త్రం లో ఒక నూతన పద్ధతికి శ్రీకారం చుడుతున్నారు. ఇందుకుగాను సహకరించిన పరిశోధన పర్యవేక్షకులు ప్రొఫెసర్ కె.శ్రీనివాస్ విభాగాధిపతి, ఉపాధ్యాయులు కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర యువజన కార్యదర్శిగా ఏనుగుల నవకిషోర్



**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర యువజన కార్యదర్శిగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఏనుగుల నవ కిషోర్ ను నియమితులైనట్టు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నవకిషోర్ మాట్లాడుతూ తనపై పెట్టిన ఈ బాధ్యతపట్ల జిల్లా స్థాయిలో పదవికి వన్నె తెచ్చేలా, రాబోయేరోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ తరపున, ప్రజల పక్షాన నిలుస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపట్ల నిత్యం ప్రజాక్షేత్రంలో అలుపెరగని పోరాటం చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు శివసేనా రెడ్డి సూచనలు, సలహాలు, ఆదేశాలు, అండదండలతో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేస్తూ, సమన్వయంతో పనిచేస్తానని అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చిన యువజన రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, సీఎల్పీ భట్టి విక్రమార్క, భద్రాద్రి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య, భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గురజాల వెంకట్ కు ధన్యవాదాలు తెలిపారు.

## దామల్ల లక్ష్మికి ఎంపీపీ నివాళి



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దామల్ల పెద్దులు సతీమణి దామల్ల లక్ష్మి అనారోగ్యంతో గురువారం ఆమె స్వగృహంలో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న తిరుమలాయపాలెం మండల పరిషత్ అధ్యక్షులు బోడ మంగీలాల్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల రవికుమార్ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ ఉపసర్పంచ్ సిరి గద్దె ఉపేందర్ లు ఆమె భౌతికయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# సర్పంచ్‌గా గెలవలేని వారు..ఎమ్మెల్యేపై విమర్శలా..!

## – డబ్బు రాజకీయానికి ప్రజలు బుద్ది చెపుతారు
## – సింగరేణి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్



**కారేపల్లి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్)** : సర్పంచ్‌గా గెలవలేని వ్యక్తులు నేడు స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్‌పై విమర్శలు చేస్తుంటే ఆకాశంలోకి ఉమ్మివేసిన చందంగా ఉందని సింగరేణి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. గురువారం కారేపల్లిలోని బిఆర్ఎస్ పార్టీకార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ బొర్రా రాజశేఖర్ ఎమ్మెల్యే రాములు నాయక్‌పై చేసిన విమర్శలకు ఘాటుగా స్పందించారు. సర్పంచ్‌గా ఓడిపోయిన వ్యక్తికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్‌చైర్మన్‌గా పదవి ఇచ్చిన బిఆర్ఎస్‌ను, అవకాశం కల్పించిన రాములు నాయక్‌ను విమర్శించడం హేయమైన చర్య అన్నారు. భద్రాచలంలో రామ చంద్రుడు ఎంతటి నిజాయితీగా తన రాజ్యాన్ని పాలించాడో, వైరాలో ఎమ్మెల్యే రాములు నాయక్ ఎలాంటి అవినీతి మరక లేకుండా పారదర్శకంగా పనిచేస్తున్నాడన్నారు. పొంగులేటిది ప్యాకెట్, ప్యాకేజి రాజకీయమని, బిఆర్ఎస్ అండతో తెచ్చుకున్న కాంట్రాక్టులతో గ్రామాలలో తిరుగుతూ డబ్బులను ప్యాకెట్‌గా ఇస్తూ, నాయకులకు ప్యాకెజిలు ఇస్తూ రాజకీయం చేస్తున్నాడన్నారు. ఆయామక గిరిజన ప్రజలకు తెలియక పొంగులేని నమ్మారని ఇప్పుడిప్పుడే తెలుస్తుందని డబ్బు మదంతో రాజకీయాన్ని వ్యాపార కోణంలో చేస్తున్న పొంగులేటికి త్వరలోనే జిల్లా ప్రజలు బుద్ది చెపుతారన్నారు. ఒక దశ, దిశ లేకుండా అభ్యర్థులను ప్రకటిస్తున్నానంటూ ప్రజలలో తికమక కలిగించేలా చేస్తున్నాడని, దమ్ముంటే తనతోపాటు, తన వెంట వచ్చిన అందరితో పార్టీ, ప్రజాప్రతినిధి పదవులకు రాజీనామా చేయించి నీ సత్తా ఏంటో చూపించాలన్నారు. వాజేడు నుండి వైరా వరకు గిరిజన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలోనే అభ్యర్థులను ప్రకటిస్తూ దొర అహంకారాన్ని ప్రదర్శిస్తూ, అమాయక గిరిజనులను మభ్య పెడుతున్నాడని, జనరల్ స్థానాల జోలికి పోవడం లేదని అక్కడికి వెళితే ప్రజలు చెప్పులతో కొడతారనే భయంతో అమాయక గిరిజనుల మధ్య ఆటలాడు తున్నారన్నారు. పార్టీలో మొదటి నుండి వెన్నుపోటుస్తున్నా అధినేత భరించాడని ఆ విశ్వాసం లేకుండా ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్‌రావును ఓడించడానికి ప్రతిపక్షపార్టీతో జట్టుకట్టిడం, సొసైటీ ఎన్నికలలో ప్రస్తుత చైర్మన్‌కు వ్యతిరేకంగా బృందం తయారు చేయడం ఇలా ప్రతి నియోజకవర్గంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినా సముచిత గౌరవం కల్పిస్తే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కన్నతల్లికి ద్రోహం చేయడం లాంటిదేనన్నారు. నేడు ఖమ్మం జిల్లాలో ప్రజలు నిన్ను కేఏ పాల్ లా చూస్తున్నారని, డబ్బుతో చేసే రాజకీయాలు ఎంతో కాలంచేయలేవన్నారు. ఇప్పటికైనా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, మంత్రి పువ్వాడ అజయ్, జిల్లా అధ్యక్షుడు తాతా మదుసూధన్‌తో సహ బిఆర్ఎస్‌పై తప్పుడు వ్యాఖ్యలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, బిసి, ఎస్సీ, యూత్ సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, గుగులోత్ రమేష్ నాయక్, ఎర్రబెల్లి రఘు, వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా రంగారావు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, దిశ కమిటీ సభ్యులు బాణోత్ కుమార్, షాదీఖానా చైర్మన్ షేక్ షఫీ, మైనార్టీ ఉపాధ్యక్షుడు గౌస్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, నాయకులు అజ్మీరా వీరన్న, బత్తుల శ్రీనివాస్‌రావు, తోటకూరి రాంబాబు, శివరాత్రి అచ్చయ్య, పప్పుల నిర్మల, అంగోత్ మత్రు, అడపా పుల్లారావు, జాలా సాంబ, హరు, ఆదెర్ల రామారావు, కార్యలయ ఇంచార్జ్ తొగరు శ్రీను, బాణోత్ వీరన్న, బాణోత్ కోటి, చెవుల చందు, బాస్కర్, సక్రు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి

# కార్మికులకు, రైతులకు కేటాయింపులు పెంచాలి




**ఖమ్మం గాంధీచౌక్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్)**: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ,సిఐటియు, ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం పత్తి మార్కెట్ ముందు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కు వ్యతిరేకంగా బ్లాక్ డే పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నిరసనసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్ ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 45 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 60 వేల కోట్లు తగ్గించి ,ఉపాధికి 30 వేల కోట్లు తగ్గించి ,ఆహార భద్రతకి 90 వేల కోట్లు తగ్గించి, పేదలకు కార్మికులకు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని వారు మండిపడ్డారు. ఈ కాలంలో కార్పొరేట్లకు 18 లక్షల కోట్లు రాయితీలు ప్రకటించిన మోడీ బిజెపి ప్రభుత్వం సామాన్యులకు ,పేదలకు, రైతులకు ,కార్మికులకు, బడ్జెట్ కేటాయించడంలో చిత్తశుద్ది లేదన్నారు .అనేకమంది పేదలు ఆహార పదార్థాలు అందక ఆకలి చావులు చస్తుంటే ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సింది పోయి నిధులను తగ్గించి చట్టానికే తూట్లు పొడుస్తున్నారని వారు విమర్శించారు. వ్యవసాయ రంగం దేశానికి ప్రపంచానికి అన్నం పెడుతూ రైతులు దేశ అభివృద్దికి సహకరిస్తుంటే వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ వాళ్లకు అప్పజెప్పాలని మోడీ చూస్తున్నాడని అందులో భాగంగానే గతంలో రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి బలవంతంగా రుద్దే ప్రయత్నం చేశాడని ఐక్యంగా రైతులు పోరాడి ఆ చట్టాలను రద్దు చేసినా ప్రమాదం వెంటాడుతూనే ఉందని వారన్నారు. కార్మికులకు బడ్జెట్ కేటాయించకుండా కేంద్రమోడీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని వారన్నారు. ఉపాధికి ,ఆహారభద్రతకి, కార్మికులకు, 40% బడ్జెట్ కేటాయించాలని విద్య, వైద్యానికి 25 శాతం కేటాయించాలని వారు డిమాండ్ .చేశారు భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ ఆల్ హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శ్రీనివాసురావు, పత్తిపాక నాగ సులోచన, షేక్ హిమామ్, పగడాల మోహన్ రావు, సిఐటియు 3 టౌన్ కన్వీనర్ ఎర్ర మల్లికార్జున్ , సిఐటియు త్రీ టౌన్ కో కన్వీనర్ వేల్పుల నాగేశ్వరరావు,రంగు హనుమంత చారి, పాశం సత్యనారాయణ, సోమనబోయిన వెంకటేశ్వర్లు,పెద్దోజు ఉపేంద్ర చారి, షేక్ మస్తాన్, హెచ్ వెంకటేశ్వరరావు, నల్ల మాస వీరస్వామి, మచ్చ కృష్ణ భాష బోయిన ఉపేందర్, హెచ్ మల్లేష్, సరికొండ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన



**నేలకొండపల్లి/ ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్)** : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజక వర్గంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం బుద్దారంలో జరిగిన సామినేని వాసు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన దంపతులను దీవించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఓ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ లోని శ్రీ హర్ష కన్వెన్షన్ లో జరిగిన బానోత్ నారాయణ మూర్తి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. అదేవిధంగా ఖమ్మం నగరంలో జరుగుతున్న తన మేనకోడలి కుమార్తె వివాహ ప్రధాన వేడుకలో పాల్గొని నూతన వధువును దీవించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, వట్టికూటి సైదులు గౌడ్, గుడిపుడి రజనీకాంత్, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఉపేందర్, రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మైనర్ బాలిక అదృశ్యం..

## – మిస్సింగ్ కేసు నమోదు చేసిన ఎస్ఐ జీవన్ రాజు..

**కరకగూడెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్)**: కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సిర్ర నాగరాజు కుమార్తె చిర్రా లావణ్య వయసు 17 మైనర్ బాలిక కనపడటం లేదని ఎస్ఐ జీవన్ రాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే బట్టుపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న చిర్ర నాగరాజు సాంబరాజ్యం దంపతుల రెండవ కుమార్తె లావణ్య బుధవారం ఉదయం 11 గంటలకు ఇంట్లో నుండి వెళ్లిపోయింది సాయంత్రం వరకు రాకపోవడంతో చిన్న కూతురు తమ తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు అంతా వెతికి గురువారం నాడు తల్లిదండ్రులు ఫిర్యాదు తో స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసామని ఎస్సై జీవన్ రాజు తెలిపారు. వివరాలు తెలిసినవారు ఈ కింది నెంబర్లకు 7995770191,+91 94409 04284 సమాచారం అందించగలరని కోరడమైనది.

# నవోదయలో ప్రవేశానికి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ గడువు పొడగింపు



**కూసుమంచి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్)** : ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2023–24లో ఆరో తరగతిలో ప్రవేశ పరీక్ష కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు సాంకేతిక కారణాలు వల్ల గడువు తేదీని ఈ నెల 15 తేదీ వరకు పెంచినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ చంద్రబాబు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎంపీపీ



**తల్లాడ, ఫిబ్రవరి 9 (మనం న్యూస్)**: తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, మార్తమ్మ దంపతుల కుమార్తెల ఓణీల ఆలంకరణ వేడుక గురువారం మహాలక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, తహసీల్దార్ గంటా శ్రీలత, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, పిఆర్ ఏఈ అశోక్ హాజరై చిన్నారులు శ్రావ్యశ్రీ, సాత్వికలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీవో కొండపల్లి శ్రీదేవి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, బాలపేట సర్పంచ్ కూసురి వెంకట నరసింహారావు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్‌రావు(జి.వి.ఆర్), సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం హెచ్ఎం మాదినేని నర్సింహారావు, తదితరులు ఉన్నారు.

# శ్రావ్యశ్రీ, సాత్వికలకు ఎస్ఐ, జర్నలిస్టుల ఆశీర్వాదం



**తల్లాడ, ఫిబ్రవరి 9 (మనం న్యూస్)**: అన్నారుగూడెంకు చెందిన ఇస్నపల్లి శ్రీనివాసరావు, మార్తమ్మ కుమార్తెలు శ్రావ్య శ్రీ, సాత్విక ఓణీల అలంకరణ వేడుక గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ వేడుకకు తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి. సురేష్, సీనియర్ జర్నలిస్టులు తాళ్లూరి దర్గయ్య గుడిపల్లి నారాయణ, ఎండీ. బహదూర్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ గొడ్ల బాబురావు బంధుమిత్రులు స్నేహితులు ఆశీర్వదించారు.

# పార్టీని విమర్శిస్తే సహించేది లేదు

## – బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్



**ఏన్కూరు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యే రాములు నాయక్ ను విమర్శిస్తే సహించేది లేదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాణోత్ సురేష్ నాయక్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. ప్రస్తుత వైరా ఎమ్మెల్యే రాముల నాయక్ 2018 ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏ పార్టీకి సంబంధం లేకుండా ఒంటరిగా పోటీచేసి గెలిచాడని, ఆరోజు టిఆర్ఎస్ లో ఉండి, పార్టీ నిర్ణయాన్ని దిక్కరించిన మీరు రాములు నాయక్ ను గెలిపించడం మా కష్టార్జితమే అని ప్రకటనలు ఇవ్వడం పార్టీకి ద్రోహం తలపెట్టారని మీ మాటలతోనే బహిర్గతం చేసుకున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీ మాండేట్ తో గెలిచిన మీరు అదే పార్టీకి వెన్నుపోటు పొడిచారని, మీరు అనుభవిస్తున్న పదవులకు ఏమాత్రం అర్హత కలిగిన వారు కాదని దుయ్యబట్టారు. మిమ్మల్ని గెలిపించిన ప్రజలు, మీకు రాజకీయ భిక్ష పెట్టిన పార్టీ కార్యకర్తలు మీ వెన్నులో వణుకు పుట్టించే రోజు త్వరలోనే వస్తుందని, అధికార పార్టీ ఇచ్చిన పదవుల్లో 4ఛంవత్సరాలు ఉండి, ఇప్పుడు పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేయడం సబబు కాదని హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేయాలనుకునే వారు తక్షణమే రాజీనామా చేసి పార్టీ నుండి వెళ్లిపోవాలన్నారు. పార్టీ వ్యక్తులపై ఆధారపడి లేదని, ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజల బలంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన ప్రజల మనిషి రాములు నాయక్ మీద అభాండాలు వేయడం సరి కాదన్నారు. కేసీఆర్ మంచి మనస్సుతో, ముందు ఆలోచనతో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారని, అదే ప్రజలు రాములు నాయక్ ను మరోసారి గెలిపిస్తారని, ఖమ్మం జిల్లాలో గెలిచే మొదటి బిఆర్ఎస్ అభ్యర్థి రాములు నాయక్ అని సవాల్ చేశారు. ధన బలంతో ప్రజలను కొనాలనుకుంటే అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్తారని విమర్శించారు. ఈ నెల 15న జరుగు ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, సర్పంచులు భుక్యా శివ నాయక్, భుక్యా కాంతి బాలాజి, బాణోత్ క్రిష్ణప్రియ శ్రీకాంత్, బాణోత్ నాగమణి భాస్కర్, సొసైటి డైరెక్టర్ మాళోతు భామణ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఇసన్నపల్లి నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమటి చైర్మన్ భుక్యా సక్రు నాయక్, గ్రామశాఖ భుక్యా రామా, కడియాల సుధాకర్, మండల నాయకులు భుక్యా చందులాల్ నాయక్, భుక్యా వినోద్ కుమార్, భుక్యా ధర్మా నాయక్, సీతారాములు, కట్టా సత్యనారాయణ, రాచబంటి వీరభద్రం, గొల్లపూడి శివ క్రిష్ణ, కాకాటి దావీదు, వడ్లమూడి అరవింద్, బాణోత్ నరసింహారావు, ఇంజం దేవదాసు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్‌గ్రేడ్ అయిన పండిట్, పీఈటీ పోస్టులకు పదోన్నతులు కల్పించాలి

## – పండిట్ల, పీఈటీల ఆందోళనకు సంఘీభావం తెలియజేసిన టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్



**కొణిజర్ల, ఫిబ్రవరి 9 (మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిన పండిట్, పిఇటి పోస్టులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా పండిట్, పిఇటిల ఆందోళనను విరమింపజేయాలని,ఈ పదోన్నతల షెడ్యూల్ లోనే పండిట్, పిఈటీ లకు పదోన్నతులు కల్పించాలని పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పిల్లల విద్యాభ్యాసానికి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని టీఎస్ యుటియఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి పాఠశాల నందు పండిట్, పీఈటీలు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రపంచ తెలుగు మహాసభలో ఇచ్చిన హామీ మేరకు,తక్షణమే జోక్యం చేసుకొని పండిట్లకు, వ్యాయామ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, దశాబ్దాల వివక్షతకు ముగింపు పలకాలని, కోర్టు తీర్పు త్వరగా వచ్చే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, అప్పటివరకు పండిట్లందరికీ నోషనల్ సీనియారిటీ వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పండిట్ల ఆందోళనకు సంఘీభావం తెలియజేసినారు. జిడిఎస్వి కొణిజర్ల మండల ప్రధాన కార్యదర్శి రమణ సంఘీభావం తెలుపుతూ తదుపరి కోర్ట్ ఉత్తర్వులకు లోబడి పండిట్,పిఈటి లకు వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని సంఘీభావం తెలియజేసినారు ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల పెద్దగోపతి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు,కొత్త శ్రీనివాసరావు, రామారావు, జయరాజు,సుజాత, వెంకటేశ్వరరావు, పుల్లారావు,చంద్రశేఖరరావు పాలుగోన్నారు మా నిరసన కార్యక్రమంకు సంఘీభావం, మద్దతు తెలిపిన టీఎస్ యూటిఎఫ్ నాయకులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు భాషా పండితులైన కె శ్రీధర్ బాబు, జె రవి, సాంబ చారి లకు అభినందనలు తెలిపారు.

# గుత్తికొండ నిర్మలకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత



**తల్లాడ, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** తల్లడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలోని గుత్తికొండ నిర్మలకు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన గుత్తికొండ నిర్మల పెద్ద కుమారుడు గుత్తికొండ ఆదాం(35) తలసేమియా వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించారు. గురువారం మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత పాత మిట్టపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్ళి గుత్తికొండ నిర్మల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ 'సర్వీస్ బిఫోర్ సెల్ఫ్' నినాదంతో మార్పు స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని అన్నారు. సమాజం పట్ల బాధ్యతగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, సభ్యులు షేక్ ఆష్రిఫ్, కురుమిండ్ల రవికిషోర్, బూర్గు లాలయ్య, గుత్తికొండ నిర్మల, గుత్తికొండ వినోద్, గుత్తికొండ రేవతి తదితరులు పాల్గొన్నారు

# వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పరిశీలించిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో) :** ఖమ్మం వీడీఓస్ కాలని నందు నితనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సందర్శించారు. ఆయా దుకాణం దారులతో మంత్రి పువ్వాడ మాట్లాడారు. అన్ని సదుపాయాలు ఒకే వద్ద ఉండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పార్కింగ్ కి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని, త్రాగునీరు, విద్యుత్ ఏర్పాట్లకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే మార్కెట్ ను మంత్రి కేటిఆర్ చేతుల మీదగా లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.వారి వెంట పాల్గొన్న మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా చదవి ఫలితాలు సాధించాలి

**ఖమ్మం గాంధీచౌక్, ఫిబ్రవరి 9(మనం న్యూస్) :** విద్యార్థులు పదో తరగతిలో ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫికెట్ ట్రైనర్ ఎండి ఆశ కోరారు గురువారం ఖమ్మం పట్టణంలోని రాజేంద్రనగర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఉన్నత లక్ష్యంతో కృషి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తద్వారా విజయము లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బాలాజీ ఎస్టేట్ ఇంపాక్ట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ను అందజేశారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అహంకారి బెల్లం వేణుని వెంటనే అరెస్ట్ చేయాలి

## సీపీకి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు వినతి



**ఖమ్మంఅర్బన్, ఫిబ్రవరి 9(మనం న్యూస్) :** బహుజన వర్గానికి చెందిన దేవాదాయ శాఖలో అధికారిగా పనిచేస్తున్న రెంటాల సమత ను నోటికి వచ్చినట్టు తన ఇష్టానుసారంగా మాట్లాడి, విచక్షణారహితంగా మనసుని గాయపరిచి, ఆత్మహత్యా ప్రయత్నానికి కారణమైన బెల్లం వేణును వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు గురువారం వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ విషయమై పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కో కన్వీనర్స్ పెరుగు వెంకటరమణ,బద్రు నాయక్, రెహమాన్,బి పద్మ చారి, నకిరేకంటి సంజీవరావు, షేక్ మస్తాన్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, మాల మహానాడు నాయకులు దాసరి శ్రీనివాస్, కాకుమాని రామారావు,గాదరి బాబు, అఖిల్ ,ఉపేంద్ర నాయక్,రమ్య, స్వరూప,అడ్వకేట్ నజీమా,తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**దమ్మపేట, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** దమ్మపేట మండల పాతచీపురుగూడెం గ్రామంలో చీదర రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వస్త్రాలను అందచేశారు.

# నేడు కామేపల్లిలో రేవంత్ రెడ్డి యాత్ర

**(మొదటి పేజీ తరువాయి)**

09.02.20023 న రాత్రి చేరుకుందని తెలిపారు. నేడు 10.02.2023న ఉదయం 9 గంటలకు కామేపల్లి మండలం లచ్చు తండా నుండి పాద యాత్ర ప్రారంభమై బర్ల గూడెం, పొన్నేకల్లు,బండిపాడు, బంజర,గోవింద్రాల,పాత లింగాల, మీదుగా సాగుతూ కొత్త లింగాల క్రాస్ రోడ్ లో సాయంత్రం బహిరంగ సభ జరగనుందని అన్నారు. ఈ యాత్రకు ఖమ్మం జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా, విద్యార్థి, యువజన విభాగం, మైనార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని రేవంత్ రెడ్డి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ మాత్రమే :**

అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన తెలంగాణ 2023-24 బడ్జెట్ అంకెల గారడీ మాత్రమే అని ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు సాగుకు కరెంటు ఇవ్వడం లేదని అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ బృందం అడిగితే కనీసం చర్చకు కూడా అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. ఇందుకు నిరసనగా 13 న తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాల ముందు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రైతులందరూ ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అందులో ఏమాత్రం వాస్తవం లేదని తెలిపారు. కేవలం 10 గంటలు కూడా రైతులకు నాణ్యమైన కరెంటు అందుబాటులో ఉండడం లేదని కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితుల్లో నేడు రైతాంగం మగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా నెల రోజులుగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నం అవుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని గత బడ్జెట్లో ప్రతిపాదించిన రైతు రుణమాఫీ మొత్తంలో 25 శాతం కూడా ఖర్చు చేయలేదని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీకి కేవలం రూ.6,385కోట్ల కేటాయింపులకే పరిమితం చేశారని గత నాలుగు బడ్జెట్లో అన్ని కలిపి రూ.20వేల కోట్ల పైనే కేటాయింపులు చేసి కేవలం 12 వందల కోట్ల లోపే రుణమాఫీ కోసం నిధులు మంజూరు చేశారని తెలిపారు. సకాలంలో రుణాలు మాఫీ చేయకపోవడం వల్ల రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది రైతులు బ్యాంక్ ఖాతాలు ఎన్పీఏలుగా మారిపోయాయని అన్నారు. అలాంటి వారికి బ్యాంకుల్లో రుణాలు అందే పరిస్థితి లేదని అన్నారు. తెలంగాణలో సంప్రదాయ పంటలైన పసుపు, చెరకు పంటలకు బడ్జెట్లో ఒక్క పైసా ఇవ్వలేదని పసుపు, చెరకు రైతులను ఆదుకోవడానికి ఏమాత్రం ఆలోచన చేయలేదని అన్నారు. పంటల బీమా పథకాన్ని పూర్తిగా వదిలేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు,పీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, పాలేరు పీ సీ సీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, వైరా పీసీసీ సభ్యులు వడ్డే నారాయణ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మైనార్టీ నాయకులు హుస్సేన్, ఏలూరి రవికుమార్ పాల్గొన్నారు.




# పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ

**తల్లాడ, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జడ్పీహెచ్ఎస్ అన్నారుగూడెం హైస్కూల్ నందు,10,వ తరగతి, విద్యార్థినీ విద్యార్థులకు వజినేపల్లి శ్రీనివాసరావు నాగలక్ష్మి దంపతులు (దారా విష్ణు మోహన్ రావు కుమార్తె ) వివాహ దినోత్సవ సందర్భంగా, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం వితరణ చేసినారు. పదవ తరగతి పరీక్షలు వరకు అల్పాహారం ను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు అల్పాహారం ను వినిగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు రమేష్ కొరినారు. సహకరించిన దాతల నీ ప్రత్యేకంగా అభిందించారు. అధ్యక్షులు--దగ్గుల రాజశేఖర్ రెడ్డి సెక్రటరీ--వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, ట్రెజరర్--అనుమోలు సర్వేశ్వర రావు, ఆర్సీ దారా శ్రీనివాసరావు, డైరెక్టర్ దొబ్బల శ్రీనివాసరావు, తోట మురళి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం చేయూత



**బోనకల్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉదయం 8:30 గంటల నుండి 9;30 గంటల వరకు, సాయంత్రం 5:00 గంటల నుంచి 6:00 వరకు నిర్వహిస్తున్నందున విద్యార్థులకు గురువారం అల్పాహారాన్ని అందించుటకు గ్రామ పెద్దలు పారుపల్లి జోగారావు 6000 రూపాయలు, అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి రావుల వెంకటకృష్ణ వారి నాన్నగారైన వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం మూడు వేల రూపాయలు అందించి తమ ఉదారాతను చాటుకున్నారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కృషిచేసి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు .అలాగే పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సుగ్గుల రామకృష్ణారావు మాట్లాడుతూ పెద్దలు అందించే సహాయాన్ని సద్వినియోగించుకొని 100% ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు ప్రయత్నం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రామకృష్ణ సర్పంచ్ జేరిపోతుల రవీంద్ర, గ్రామ పెద్దలు పారుపల్లి నరసింహారావు , గాలి వెంకన్న, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన.. డిఎంహెచ్ఓ, సర్పంచ్







**'కరకగూడెం ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** కరకగూడెం మండలం చిరుమళ్ళ గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి శిరీష పరిశీలించారు. కంటి వెలుగులోని లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా. ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.అందత్వ నిర్మూలనే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని నిరుపేదలకు ప్రజలకు ఎంతగానో ఉపయోగ` ఎడుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం ప్రభుత్వ వైద్య శాలను సందర్శిం చారు ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న వైద్య వివరాలను వైద్యాధికారి మధు ని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచిం చారు వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మధు కంటి వెలుగు వైద్యాధికారి బైరిశెట్టి నరేష్, కంటి వైద్య నిపుణులు, డాక్టర్ సంజీవరావు, గొంది వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పాయం నరసింహారావు, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం జగన్ పాల్గొన్నారు.




# తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి మండల కమిటీ కాకర్లపల్లి గ్రామం లో బడ్జెట్ బడ్జెట్ ప్రతులు దగ్ధం కార్యక్రమం సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి భారీ నిధులు కోత విధించడం రైతాంగానికి తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు, వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేస్తామన్నా కేంద్ర ప్రభుత్వం ఈ దేశానికి వెన్నుముకైనా రైతు కు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వ్యవసాయ రంగాన్ని కంపెనీలు పరం చేయుటకు ప్రోత్సాహం ఇచ్చే చర్యలో భాగమై ఈ బడ్జెట్ అని ఆయన అన్నారు రైతన్నకి బడ్జెట్లో కోధవించే విధించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మోడీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వేల్పుల కుమారస్వామి, చర్ల వెంకటేశ్వరావు, విష్ణువర్ధన్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, నాగేశ్వరావు ,వంశీ, , అనిల్, వంశీ, మేకల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# 11న స్వర సుధా మ్యూజిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘంటసాల 49వ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం కల్చరల్, ఫిబ్రవరి 9(మనం న్యూస్) :** ఘంటసాల గానామృత సినీ సంగీత విభావరి, స్వర సుధా మ్యూజిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పద్మశ్రీ స్వర్గీయ ఘంటసాల 49వ వర్ధంతి సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం ఘనంగా ఘంటసాల వర్ధంతి వేడుకలు జరుగుతాయని గౌరవ అధ్యక్షులు పారుపల్లి సురేష్ తెలిపారు. ఈ వేడుకలు సాయంత్రం ఐదు గంటల నుండి కొనసాగుతాయని కళాతపస్వి , సినీ దర్శకుడు కె విశ్వనాథ్ , పద్మ భూషణ్ శ్రీమతి జమున (ప్రముఖ సినీనటి) , పద్మ భూషణ్ శ్రీమతి వాణి జయరాం (ప్రముఖ గాయని ) సంస్మరణలు తెలియజేస్తూ మధుర గీతాలు ఆలపిస్తారని తెలియజేశారు. కళాభిమానులు , కళాకారులు మొదలగు వారు అందరూ హాజరై విజయవంతం



చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు శ్రీమతి వనం కృష్ణవేణి , అధ్యక్షులు కొమర్రాజు మాధవరావు , ఉపాధ్యక్షులు వివి రెడ్డి , కోశాధికారి పి జె వినయ్ కుమార్ , ఆర్గనైజర్ సెక్రటరీ వి శ్రీనివాసరావు పాల్గొన్నారు .

# వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ లేకపోతే.. మీ ఆధార్ కార్డులు ఎక్కడుండేవి?

**వైరా టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్ ) :** గురువారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణ రావు మాట్లాడుతూ ..ఆనాడు బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఇండిపెండెంట్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కష్టపడ్డామని ప్రకటన చేసే మీరే నిజమైన వెన్నుపోటు దారులు , ఎమ్మెల్యే రాములు నాయక్ లేకపోతే మీ ఆధార్ కార్డు ఎక్కడుండేవి?తాడు బొంగరం లేని మీరు, ఏ పార్టీలో ఉన్నారు తెలియని మీరు, ఊరు–పేరు లేకుండా అభ్యర్థులు నిలబెట్టే మీరు ,బీఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించడం హాస్యాస్పదంగా ఉంది ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ 2014 నుంచి ప్రజల్లోనే ఉంటూ ,ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజల అభిమానం పొందారని ,అందుకే ఏ పార్టీకి సంబంధం లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారని ,ఇది గుర్తుపెట్టుకుని మాట్లాడితే మంచిది. ఈరోజు మీరు బీఆర్ఎస్ పార్టీలో ఉండి ,పార్టీ నిర్ణయాన్ని దిక్కరించి, ప్రస్తుత ఎమ్మెల్యే ని గెలిపించటం మా కష్టార్జితం అని ప్రకటన చేయటం పార్టీకి మీరు ద్రోహం చేసినట్టు కాదా?

ఏ పార్టీ మ్యాండేటు నైతే మీరు గెలిచి ,ఉన్నత పదవులు అనుభవిస్తూ మరల అదే పార్టీకి వెన్నుపోటు పొడిచిన మీకు ఆ పదవులు అనుభవించడానికి అర్హత ఉందా? చిత్తశుద్ధి ఉంటే వెంటనే మీ పదవులకు రాజీనామా చేయండి మీకు రాజకీయ బిక్ష పెట్టిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు రాబోయే రోజులలో మీకు వెన్నులో వణుకు పుట్టించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గుర్తుపెట్టుకోండి. పార్టీ గుర్తుపై గెలిచి పార్టీ బహిష్కరించిన ఇంకా కక్కినకూటికి ఆశపడి పదవులును పట్టుకుని వ్రేలాడే మీరా, బీఆర్ఎస్ పార్టీని ,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేని ? జిల్లా పార్టీ అధ్యక్షులును విమర్శించేది? ఇటువంటి చిల్లర



రాజకీయాలు మీకు, మీ నాయకులకి సరిపోతాయి కానీ.. మా నాయకులు కాంట్రాక్టులు చేసి అప్పన్నంగా వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేయడం లేదని, కోట్ల రూపాయలు అడ్డదారులలో సంపాదించలేదని ,పది సంవత్సరాల క్రితం మీ నాయకుడు పరిస్థితి ఏంటో ?ఇప్పుడు మీ నాయకుడు పరిస్థితి ఏంటో ప్రజలకు తెలుసునని ,ధనమదంతో జనాలను కొందామని చూస్తే మీకు బుద్ధి ఎలా చెప్పాలో ప్రజలకు తెలుసని అన్నారు. నాలుగు సార్లు పార్టీలు మారిన మీరు , చొక్కాలు మార్చినంత ఈజీగా పార్టీలు మార్చి ఇప్పటికీ ఏ పార్టీలో ఉన్నారో చెప్పేదమ్ములేని మీరు, అభ్యర్థులను ప్రకటించటం చూస్తే హాస్యాస్పదంగా ఉంది ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆనాడ్ఖుఖిల లో ఉన్న ఈనాడు ఇక్కడ ఉన్న ఎప్పుడు కూడా పార్టీ నిర్ణయానికి కట్టుబడి కేసీఆర్‌కి నాయకత్వాన్ని బలపరుస్తూ నిబద్ధత పనిచేసిన నాయకుడని, ఆయనలో ఉన్న సమర్థతను, క్రమశిక్షణను గుర్తించి పదవులను ఇచ్చారని ఇది గుర్తుపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు ఈనెల 15 తారీకున జరుగు ఆత్మీయ సమ్మేళడానికి బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని చెప్పారు.ఈ ప్రెస్ మీట్ లో వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ,వైరా మార్కెట్ చైర్మన్ బీ డే కే రత్నం ,వైరా మునిసిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు ,ఎంపీపీ వేల్పుల పావని, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునురావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే లాల్ మొహమ్మద్సీ,నియర్ నాయకులు కౌన్సిలర్ విశ్వేశ్వరరావు, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్రావు ,జిల్లా నాయకులు మచ్చా బుజ్జి ,సీనియర్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి అమరనేని మాధవరావు ,మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రవి ,సర్పంచ్ సంఘం అధ్యక్షులు సాధం రామారావు,ఎంపిటిసి వెంకటరామిరెడ్డి ,సీనియర్ నాయకులు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ,ఎంపిటిసి ఎర్రమల సౌజన్య ,కోదండరామ దేవాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, పులిగుట్ట చైర్మన్ మడుపుల సైదా,మండల బీసీ సెల్ అధ్యక్షులు వాకదారి వెంకటేశ్వరరావు ,మైనారిటీ అధ్యక్షులు ఎస్కే సైదా ,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, మండల కార్మిక విభాగం గంగదేవుల నరేష్ ,రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ సింగారపు నరేష్ ,వైరా పట్టణ నాయకులు సూర్యదేవర శ్రీధర్ ఎదునూరి శ్రీను కర్నాటి హనుమంతరావు మరికంటి శివ తాటిపల్లి సుధీర్ కౌన్సిలర్స్ చల్లగొల్ల నాగేశ్వరరావు ఇమ్మడి రామారావు తడికమల్లి నాగేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల మురళి, మండల కోశాధికారి మేరుగు రత్నరాజు,సర్పంచులు భద్రయ్య ,కోట ఎలీషా, పట్టణ నాయకులు లగడపాటి ప్రభాకర్ కన్నెగంటి హుస్సేన్ గుగులోతు రవి మండల నాయకులు కొప్పుల వెంకటేశ్వర్లు కష్టాల సత్యనారాయణ , తాటిపూడి ఉపసర్పంచి సత్యానంద్ ,దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కలానికి కన్నీరేలా – జర్నలిస్టుల గొంతు నొక్కొద్దు..

### – ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి..





**వైరా టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** ఎండనక, వాననక, రేయనక, పగలనక నిరంతరం ప్రజా సమస్యలపై తమ కలాన్ని సంధిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సమస్య ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉందని అది న్యాయమైన సమస్యని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇవ్వాలని జర్నలిస్టులు దీక్షకు సంఘీభావం తెలిపి పలు పార్టీల నేతలు పేర్కొన్నారు. వైరాలో స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్రక్కన వైరా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష తొలి రోజు విజయవంతంగా ముగిసింది. ఈ దీక్ష కార్యక్రమంలో వైరాకు చెందిన జర్నలిస్టులు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఇళ్ల స్థలాల సాధనే లక్ష్యంగా ఏకైక ఏజెండాగా దీక్షలో పాల్గొన్నారు.సంఘీభావం తెలిపిన **మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ :**వైరా నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని. రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేశారు.

**జర్నలిస్ట్ లకు సంఘీభావం తెలిపిన మాజీ శాసన సభ్యులు చంద్రావతి**

వైరా నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని. రిలే నిరాహార దీక్షలు చేపట్టిన జర్నలిస్టులకు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి సంఘీభావం తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ జల్లిపల్లి



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట మండలం నారంవారిగూడెం కాలనీ గ్రామపంచాయతీ లో వేంచేసి ఉన్న శ్రీ మేలు మలవర్తూర్ ఆదిపరాశక్తి విజయ భవాని అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 5వ రోజున జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అశ్వరావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సర్పంచ్ నారం.రాధ, ఉప సర్పంచ్ గేదెల సురేష్ నాయుడు, మండల నాయకులు యూఎస్ ప్రకాష్ రావు, తాడేపల్లి రవి, నార్లపాటి.రాములు, గంధం వేంకటేశ్వర రావు, మాలోతు రామారావు, ఆలయ కమిటీ గేదెల విష్ణు,ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీలో మంచి ర్యాంకు సాధించిన బాణోత్ అరవింద్‌కు



**బోనకల్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** మండలంలో రావినూతల గ్రామా నికి చెందిన. బాణోత్ రవి రజిత చిన్న కుమారుడు బాణోత్ అరవింద్ రావినూతల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ముగించుకుని ఖమ్మం కృష్ణ వేణి కాలేజీ లో ఎంపీసీ చదువుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన. జేఈఈ మైన్స్ పరీక్ష లో. 99.09 మార్కులు సాధించి ఐఐటీ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించిన బానోత్ అరవింద్ ను రావినూతల గిరిజన నాయకులు గిరిజన గుగులోతు పంతు. బాణోత్ శివల నాయక్. బాణోత్ శ్రీను గుగులోతు రాములు బాణోత్ కృష్ణ తండా నాయకులు బాణోత్ మను నాయక్ బాణోత్ రమేష్ గుగులోతు రామకృష్ణ. బాణోత్ తులిసిదస్ మరిము తండా నాయకులు బాణోత్. సరిరములు బాణోత్ నాగేశ్వరరావు బాణోత్ రామదాసు బాణోత్ కృష్ణ బాణోత్ జను బాణోత్ కిరణ్ నాయక్ బాణోత్ దేవసింగ్ బాణోత్ స్వామి గుగులోత్ సైదులు గుగులోత్ రూపల్ల. గుగులోత్ నరేష్ బాణోత్ గోపి. తదితరులు అభినందించారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన డిఎంహెచ్ఓ శిరీష



**కరకగూడెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** కరకగూడెం మండలం చిరుమళ్ళ గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి శిరీష పరిశీలించారు. కంటి వెలుగులోని లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా. ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.అందత్వ నిర్మూలనే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని నిరుపేదలకు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న వైద్య వివరాలను వైద్యాధికారి మధు ని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె సూచించారు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మధు కంటి వెలుగు వైద్యాధికారి బైరిశెట్టి నరేష్, కంటి వైద్య నిపుణులు, డాక్టర్ సంజీవరావు, గొంది వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పాయం నరసింహారావు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో వెరీ సీరియస్ డిస్కషన్...

**– అభివృద్ధి పనుల ఎంపికలో పైరవీకారులకి పెద్దపీట**
**– జగన్నాధపురం,పాత గంగారం పంచాయతీలకు భారీగా నిధుల మల్లింపు**
**– పనుల కేటాయింపులో పార్టీ కేడర్ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోని వైనం**
**– నాయకులు, కార్యకర్తలలో నైరాశ్యం**

**ములకలపల్లి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**
ఇటీవల ఉపాధిహామీ నిధులలో భాగంగా 2023–24 సం,, గాను పలు అభివృద్ధి పనుల కొరకు నియోజక వర్గానికి రూ.16 కోట్లు మంజూరైన నేపథ్యంలో మండలానికి సుమారు రూ.3.80 కోట్లు కేటాయించారు.ఈ నిధులను మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో అంతర్గత రహదారుల(సిసి రోడ్ల) నిర్మాణానికి వినియోగించనున్నారు.ఇంతవరకు భాగానే వున్న అసలు సమస్య ఇక్కడే ప్రారంభమైంది.విషయానికివస్తే సీసీ రోడ్ల మంజూరులో అధికార పార్టీకి చెందిన కీలక నేతలు ప్రతిపాదించిన పనులకు ప్రాధాన్యం దక్కకపోగా..పైరవీకారులకి పెద్ద పీఠ వేస్తూ సింహభాగం వారు ప్రతిపాదించిన వాటినే మంజూరు చేయడం ఇప్పుడు మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు వారి వారి గ్రామపంచాయతీల నుండి పలు దఫాలు పనుల కొరకు ప్రతిపాదించారు.కానీ వారి ప్రతిపాదనలను పెద్దగా పరిగణనలోకి తీసుకున్నట్లు కనిపించడం లేదు.ఈ విషయంలో వారు కొంత కినుకు వహించారు. మండలానికి మాంజూరైన సుమారు రూ.3.80 కోట్లు నిధులలో అధిక భాగం అనగా సుమారు రూ.2 కోట్ల మేర పనులు మండలానికి చెందిన ఒక ప్రముఖ గుత్తేదారుడు ప్రతిపాదించినవే కావడం గమనార్హం.సదరు గుత్తేదారుడు గత ఎన్నికల్లో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు గెలుపు కోసం కీలకంగా కృషి చేసిన వ్యక్తి కావడం విశేషం.అయితే అదే కాంట్రాక్టర్ ఈ దఫా పనులను తను ఆశించిన విధముగా పెద్ద మొత్తంలో మంజూరు చేయించుకోగలిగాడు. తనకు అనుకూలమైన గ్రామాలలో అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయించి చాకచక్యంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది.

**పైరవీకారులకి పెద్ద పీట :** అధికార పార్టీలో పలువురు కీలక నేతలు సైతం వారి వారి పంచాయతీల నుండి పలు ప్రతిపాదనలు పంపినప్పటికి కనీసం వాటిని పరిగణనలోకి తీసుకోకపోవడం ప్రస్తుతం చర్చకు దారితీస్తుంది.నిరంతరం పార్టీ కోసం పనిచేస్తూ.. పార్టీకి ,అదిష్టానానికి అన్ని విషయాల్లో అండగా ఉంటూ వస్తున్న పార్టీ క్యాడర్ ని విస్మరించడం అసహనానికి గురిచేస్తుంది.ఈ చర్యల వల్ల కార్యకర్తల మనోభావాలను దెబ్బతింటున్నాయి.అధికార పార్టీలో వుండి కూడా పనులు తెచ్చుకోలేకపోతున్నందుకు సిగ్గుపడుతున్నట్లు కొందరు నాయకులు బాహాటంగానే వాపోతున్నారు.ఈ పరిణామాలు పార్టీ శ్రేణుల్లో మరియు మండల ప్రజల్లో పార్టీ పట్ల తప్పుడు సంకేతాలు తీసుకెళ్తాయని ఆందోళన చెందుతున్నారు. ఇలా అయితే పార్టీలో కొనసాగడం కష్టమేనని క్యాడర్ బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.దీనిపట్ల స్థానిక మండల నాయకత్వం ఒకింత ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తుంది

**మండల పార్టీ అలసత్వం..పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం:**
మండల పార్టీ బాధ్యుడు.ఎమ్మెల్యేకి మరియు మండల పార్టీకి అనుసంధాన కర్తగా వ్యవహరించాల్సిన నాయకుడు.పార్టీకి కార్యకర్తలకు మధ్య వారధి.అందరిని కలుపుకొని పోవాల్సిన నాయకుడు.అతని అలసత్వం,అతి మంచితనం మూలంగానే ఈరోజు పైరవీకారులు చక్రం తిప్పుతున్నారు.మండలంలోని ముఖ్య నాయకుల మధ్య సమన్వయం లోపిస్తుంది.గ్రామాల్లో,పంచాయతీల్లో స్థానిక నాయకత్వం పార్టీని నడపలేని పరిస్థితికి చేరింది.ఫలితంగా పార్టీ ప్రతిష్ట మసకబారుతుంది.ఇది ఏ ఒక్కరి మాటో కాదు ..మండల వ్యాప్తంగా అనేక గొంతుల నుండి వినిపిస్తున్న మాట.నిన్న మొన్నటి వరకు చాప కింద నీరులా వున్న పార్టీ అంతర్గత సమస్యలు ఇప్పుడు ఒక్కొక్కటిగా భగ్గుమంటున్నాయి .దీనికి తోడు ప్రస్తుతం సీసీ రోడ్ల సమస్య తలనొప్పిగా మారనున్నట్లు తెలిస్తుంది. ఏది ఏమైనా నాయకులు మరియు కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా ఇప్పటికైనా ఈ పరిణామాల పై పార్టీ అధిష్టానం దృష్టి సారించి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే ఎన్నికల వేళ తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదనేది బహిరంగ రహస్యం.

**సీసీ రోడ్ల లొల్లి :** మండలంలో సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరైన నిధుల వివరాలు ఈ విధముగా ఉన్నాయి.మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు కాగా ఒక్కో గ్రామపంచాయతీ వారీగా రూ.లక్షల్లో ఈ క్రింది విధముగా..1. ములకలపల్లి రూ.20 లక్షలు,2.జగన్నాధపురం రూ.1.02 కోట్లు, 3.పూసుగూడెం రూ.10 లక్షలు,4.చాపరాలపల్లి రూ.21లక్షలు,5.రామచంద్రాపురం రూ.10 లక్షలు,6.మాధారం రూ.10 లక్షలు,7.ముత్యాలంపాడు రూ.11 లక్షలు,8.సీతారామపురం రూ.10 లక్షలు,9.వి.కె. రామవరం రూ.9.5 లక్షలు,10.చౌటిగూడెం రూ.10లక్షలు,11.పొగళ్లపల్లి రూ.9లక్షలు,12.తిమ్మంపేట రూ.10 లక్షలు,13.పాత గుండాలపాడ్ రూ.10 లక్షలు,14.పాత గంగారం రూ.65 లక్షలు,15.రాచన్నగూడెం రూ.10 లక్షలు 16.ముకమామిడి రూ.10 లక్షలు,17.సీతాయిగూడెం రూ.9లక్షలు,18.గుట్టగూడెం రూ.16.5లక్షలు,19.తాళ్లపాయ రూ.10లక్షలు,20.కమలాపురం రూ.10లక్షలు...ఈ విధంగా వున్నాయి.దాదాపు అన్ని పంచాయతీలకు 10,15 లక్షలు మంజూరు చేయగా.. జగన్నాధపురం పంచాయతీకి రూ.1.02 కోట్లు,పాత గంగారం పంచాయతీకి రూ.65 లక్షల మంజూరు కావడం విశేషం.మొత్తం నిధులలో సగ భాగం ఈ రెండు పంచాయతీలలోనే కేంద్రీకృతం చేయడం విమర్శలకు తావిస్తోంది.ఈ మొత్తం వ్యవహారంలో మండలానికి చెందిన కాంట్రాక్టర్ కీలకంగా వ్యవహరించాడని, మొత్తం అతని కనుసన్నల్లోనే జరిగినట్లు తెలుస్తోంది.ఇరవై పంచాయతీలకు సమన్యాయం పాటించకపోయినా పర్లేదుగాని కనీస న్యాయం పాటించలేదనే ఆరోపణలు వస్తున్నాయి.అధికారులు కూడా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది.

# కూసుమంచిలో విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమం

**కూసుమంచి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** మండలంలో కంటి వెలుగు టీంలు మూడు నడుస్తున్నాయి అని డాక్టర్ ఎస్ కే జిలాని పాషా అన్నారు. జనవరి 19 నుంచి కూసుమంచి గ్రామంలో స్క్రీనింగ్ చేయబడిన 2016 మంది కి కంటి పరీక్షలు నిర్వహించి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగింది అన్నారు. 316 ప్రిస్కిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలో వివిధ గ్రామాల్లో అనగా 169 కంటి పరీక్షలు ఇప్పటివరకు అగ్రహారం. జక్కేపల్లి. ఎస్సీ కాలనీ. పోచారం. కేశవాపురం. మునిగేపల్లి. కిష్టాపురం గ్రామంలో పూర్తి చేశామన్నారు. మొత్తము ఇప్పటివరకు ఏడు గ్రామపంచాయతీలో ముగిసిందన్నారు. నరసింహ గూడెంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుందని. కూసుమంచి లో సోమవారంతో ఈ కార్యక్రమం ముగుస్తుంది అన్నారు. గ్రామపంచాయతీలో డాక్టర్ ఎస్ కే జీలాని భాష.




సిహెచ్ఓ వలీయూద్దీన్. ఆప్టర్మిక్ రామానుజమ్మ. ఏఎన్ఎం వసంత. ధనలక్ష్మి. ఆశా కార్యకర్తలు రమ. రజిని. విజయకుమారి. మరియు డివో నందిని. గ్రామపంచాయతీలో విధులు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.

## జనసేన మండల కమిటీ నియామకం

**– కోఆర్డినేటర్‌గా శివకృష్ణ**

**ఏన్కూరు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** తెలంగాణలో జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి వైరా నియోజకవర్గంలోని ఏన్కూరు మండల కమిటీను నియోజకవర్గ కోఆర్డినేటర్ సంపత్ నాయక్ గురువారం ప్రకటించారు. మండల కోఆర్డినేటర్ గా బొగ్గారపు శివకృష్ణ, కొవ్వూరి మహేష్, దామెర్ల అశోక్ కుమార్, చుంచు భాస్కర్, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గా మద్దెల పవన్ కళ్యాణ్, భాగం రవి, బీసీ సెల్ కోఆర్డినేటర్ గా పదిమల మురళీకృష్ణ, పసుపులేటి కృష్ణ, ఎస్టీ సెల్



కోఆర్డినేటర్ గా బోజగాని సురేష్, ముక్తి సతీష్, మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ షేక్ యాకూబ్ పాషా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పాశం భరత్, బూరుగ రాము ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ అవకాశం కల్పించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సంపత్ నాయక్ కు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఏన్కూరు మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి సమిష్టిగా పోరాడతామన్నారు.

## స్పందించిన కలెక్టర్ జీవో ప్రకారం వేతనాలు

**– ఏప్రిల్ నెల నుండి పెరిగిన వేతనాలు**

**మణుగూరు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మండల కేంద్రమైన మణుగూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం అందరికీ విధితమే మున్సిపల్ కార్మికులు పెరిగిన జీవో ప్రకారం పెరిగిన వేతనాలు ఇవ్వాలని గత నాలుగు రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె దీనిలో భాగంగా మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ జిల్లా కలెక్టర్ అనుదీప్ కి మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె విషయాలను వివరించారు తదుపరి ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ ఏప్రిల్ నెల నుండి పెరిగిన జీవో ప్రకారం 15,600 ఇవ్వవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలియజేశారు.

**11న స్వర సుధా మ్యూజిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో**

## ఘంటసాల 49వ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**



ఘంటసాల గానామృత సినీ సంగీత విభావరి మరియు స్వర సుధా మ్యూజిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పద్మశ్రీ స్వర్గీయ ఘంటసాల 49వ వర్ధంతి సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈ నెల 11న శనివారం ఘనంగా ఘంటసాల వర్ధంతి వేడుకలు జరుగుతాయి అన్నారు . ఈ వేడుకలు సాయంత్రం ఐదు గంటల నుండి కొనసాగుతాయని కళాతపస్వి , సినీ దర్శకుడు కె విశ్వనాథ్ , పద్మ భూషణ్ జమున (ప్రముఖ సినీనటి) , పద్మ భూషణ్ వాణి జయరాం (ప్రముఖ గాయని) ల సంస్మరణలు తెలియజేస్తూ మధుర గీతాలు ఆలపిస్తారని తెలియజేశారు . కావున కళాభిమానులు , కళాకారులు మొదలగు వారు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పారుపల్లి సురేష్ , ముఖ్య సలహాదారులు వనం కృష్ణవేణి , అధ్యక్షులు కొమర్రాజు మాధవరావు , ఉపాధ్యక్షులు వివి రెడ్డి , కోశాధికారి పి జె వినయ్ కుమార్ , ఆర్గనైజర్ సెక్రటరీ వి శ్రీనివాసరావు పాల్గొన్నారు .

# వ్యక్తిపై మహిళ దాడి

**– మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్యాయత్నం**

**– ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**



ఓ వ్యక్తిపై మహిళ దాడి చేయడంతో మనస్థాపం తో ఆ వ్యక్తి పురుగుల మందు సేవించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన పల్లెల చిరంజీవి గోవింద వెంకన్న ఇద్దరు అదే గ్రామానికి చెందిన యలకొండ ముత్తయ్య అనే రైతు దగ్గర ఒక సంవత్సరం కు పాలేరుగా మాట్లాడుకొని జీతం చేస్తుండగా ఇట్టి గ్రామంలో పల్లెల చిరంజీవి సక్రమంగా బాధ్యతతో యజమాని వద్ద వ్యవసాయ పనులు చేస్తుండగా ఆ యజమాని చిరంజీవిని అన్నివేళలా ఆదుకుంటూ వస్తున్నాడు ఇది జీర్ణించుకోలేని మరో పాలేరు గోవింద వెంకన్న అతనిపై పలుమార్లు దాడి చేయగా అయినప్పటికీ చిరంజీవి ఆ విషయాన్ని గోప్యంగా ఉంచాడు ఈ క్రమంలో చిరంజీవి ని ఫిబ్రవరి 5వ తారీఖున వెంకన్న కొట్టడంతో ఇంటికి వచ్చి తన భార్యకు బోరున విలపిస్తూ చెప్పుకున్నాడు ఫిబ్రవరి 6న చిరంజీవి ఎస్సీ కాలనీకి తన అన్నయ్య ఇంటికి వెళుతుండగా వెంకన్న భార్య కౌసల్య కాలనీలో చిరంజీవిని అందరు చూస్తుండగా అతనిపై కర్రతో దాడి చేసి గాయపరచగా మనస్థాపానికి గురైన వెంకన్న అతను పని చేసే రైతు పొలంలో పురుగుల మందు సేవించగా పక్కనే ఉన్న రైతులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చిరంజీవి ఆరోగ్య పరిస్థితి విషమించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం చిరంజీవి భార్య జ్యోతి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నా భర్త మందు సేవించడానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతుంది.

# బిఆర్ఎస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదు

**– బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్**
**– పొంగులేటి వర్గీయులే వెన్నుపోటుదారులు**
**– వైరా ఎంఎల్ఏ ను విమర్శించే అర్హత మీకు లేదు**



**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 9 (మనం ప్రతినిధి) :** బిఆర్ఎస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని బిఆర్ఎస్ జూలూరుపాడు మండలాద్యక్షులు పొన్నెకంటి సతీష్ కుమార్ పోంగులేటి వర్గీయులకు తీవ్రపదజాలంతో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇటీవల కాలంలో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనడుస్తూ బిఆర్ఎస్ పార్టీని, సిఎంను, వైరా ఎంఎల్ఏను విమర్శిస్తే సహించేది లేదని పొన్నెకంటి సతీష్ కుమార్ హెచ్చరించారు. గురువారం జూలూరుపాడు మండలం కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సతీష్ మాట్లాడుతూ,ప్రస్తుతం వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ 2018 ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఏ పార్టీకి సంబంధం లేకుండా పోటీచేసి అపురూప విజయం సాధించారని, కానీ ఆరోజు బిఆర్ఎస్ పార్టీ లో ఉంటూ, పార్టీ నిర్ణయాన్ని దిక్కరించి వైరా ఎమ్మెల్యే రాములును గెలిపించడం తమ కష్టార్జితమే అని స్టేట్మెంట్లు ఇవ్వడం, హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ లో ఉంటూ, పార్టీకి మీరు ద్రోహం తలపెట్టారని మీ మాటల ద్వారానే బహిర్గతం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఎం ఎల్ఏ సి తాతా మధును విమర్శించే స్థాయి వారికి లేదని, తాతా మధు యుఎస్ లో ఉన్నప్పటికీ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డారని అలాంటి నిబద్ధత కలిగిన వ్యక్తిని విమర్శించే అర్హత వారికి లేదని స్పష్టం చేశారు. ఏ పార్టీ మాండేట్ తో అయితే మీరు గెలిచి మళ్ళీ అదే పార్టీకి వెన్నుపోటు పొడిచిన మీకు ఈ పదవులు అనుభవించడానికి ఏమాత్రం అర్హత కలిగిన వారు కాదని, మిమ్మల్ని గెలిపించిన ప్రజలు, మీకు రాజకీయ బిక్ష పెట్టిన పార్టీ కార్యకర్తలు మీ వెన్నులో వణుకు పుట్టించే రోజు త్వరలోనే వస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అధికార బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పదవులలో 4సంవత్సరాలు ఉండి, ఇప్పుడు పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న కార్యకలాపాలు సబబు కాదని, బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేయాలనుకునే వారు తక్షణమే రాజీనామా చేసి పార్టీ నుండి వెళ్లిపోవాలని అన్నారు. పార్టీ వ్యక్తుల పై ఆధారపడి లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ప్రజల బలంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన ప్రజల మనిషి లావుడ్యా రాములు నాయక్ మీద అభాండాలు వేయడం సరి కాదని అన్నారు. కేసీఆర్ మంచి మనస్సుతో, ముందు ఆలోచనతో ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారని, అదే ప్రజలు రాములు నాయక్ ను మరోసారి గెలిపిస్తారని, ఖమ్మం జిల్లాలో గెలిచే మొదటి బిఆర్ఎస్ అభ్యర్థి లావుడ్యా రాములు నాయక్ అని సవాల్ చేశారు. ధన బలంతో ప్రజలను కొనాలి అనుకుంటే అలాంటి వారిని ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.

**ఈ 15 ను నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ కు సంబంధం లేదు....**

ఈ నెల 15వ తారీకున వైరాలో ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, జడ్పిటిసి భూక్య కళావతి, మండల ఎంపీపీ లావుడియా సోని, వైస్ ఎంపీపీ గాదే నిర్మల, రైతు బందు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఎదలపల్లి వీరభద్రం, సర్పంచులు గలిగే సావిత్రి, రోజా, భానోత్ నరసింహారావు, ఉప సర్పంచ్ దేవరకొండ కిరణ్, మండల ఉపాధ్యక్షుడు ఎస్కే మహబూబ్, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, దుద్దుకూరు కృష్ణ ప్రసాద్, చాపలమడుగు రామ్మూర్తి, గుర్రం నవీన్,గాదే కృష్ణయ్య, తాలూరి రామారావు, ప్రభాకర్, రామిశెట్టి నాగేశ్వరావు, మోదుగు నరసింహారావు, రొకటి సురేష్, తిరుపతి, నవీన్, లాలయ్య, బోడ కృష్ణ, బోడ బాబూలాల్, మరియు పార్టీ అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మేరు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన వైస్ ఎంపీపీ దార



**దమ్మపేట, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో మండల మేరు సంఘం క్యాలెండర్ ను వైసీపీ దారా మల్లికార్జునరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తి టైలరింగ్ ను మరవద్దని ఇప్పుడు ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని వివిధ రూపాలలో అందిస్తున్నాయని వాటిని ఉపయోగించుకొని కులవృత్తిని అభివృద్ధి చేస్తూ ఎప్పటికప్పుడు కుటుంబాలను అభివృద్ధి పథంలో నడుపుకోవాలని ఆయన సూచించారు అలాగే టైలరింగ్ వృత్తి ఒక గౌరవప్రదమైన వృత్తిగా ఆయన అభి వర్ణించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గట్ల సర్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గట్ల సతీష్ సీనియర్ మేర సంఘ సభ్యులు రావెల్లి చెన్నయ్య మేడిది గవరయ్య జిల్లా కమిటీ సభ్యులు రావెల్లి అజయ్ కుమార్ గట్ల శ్రీనివాసరావు, వాన రాశి రాఘవులు, మేడిది వెంకటరత్నం, వానరాశి సాయి, గట్ల కుమార్ స్వామి, శ్రీను పృద్వి వెంకన్న, రాంబాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క వివాదాస్పద వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**– జిల్లా ముదిరాజ్ సంఘం**



**బోనకల్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క బుధవారం రోజు అసెంబ్లీ సాక్షిగా ముదిరాజు ల గురించి చేసిన వివాస్పద వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు డిమాండ్ చేశారు. గురువారం రోజున మండల కేంద్రంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గణపరపు వెంకటేశ్వర్లు అధ్యక్షత తన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరి కులవృత్తులు వారే చేపట్టాలని జీవో నెంబర్ 98 తీసుకువచ్చిందని, కానీ నేడు అదే కాంగ్రెస్ పార్టీలో శాసనసభ్యులు అయి ఉండి ఎస్సీ ఎస్టీ బీసీలను మత్య శాఖలో మత్స్యకారులుగా చేర్చాలని చేసిన వివాదకర వ్యాఖ్యలను చేయటం ఎంతవరకు సమంజసం అని,అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మ కంటి సైదులు మాట్లాడుతూ బట్టి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే ముదిరాజు వాడల్లో తిరగనియ్యమని బట్టి గెలుపుతో ముదిరాజుల పాత్ర ఎంతో ఉందని వారు వెంటనే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పగడాల అనంతరాములు, గాదె రామ్మోహన్రావు, నర్ల శేషయ్య చిరునోముల గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి, కొండబోయిన వెంకట నరసయ్య మండలంలో ఉన్న ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణరావుకు పదోన్నతి




**సింగరేణి కొత్తగూడెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టి జి ఎం పదోన్నతి తో జనరల్ మేనేజర్ క్వాలిటీ డిపార్ట్మెంట్ కార్పొరేట్ కు బదిలీ అవుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది అందరూ ఆర్ నారాయణ రావు ను పుష్పగుచ్చం శాలువా తో ఘనంగా సత్కరించ రూ . ఆయన ఏరియాలో సంస్థ కోసం పనిచేసిన విధానాన్ని కార్మికులతో ఉన్న సంబంధాలను కొనియాడారు. ఆయన కార్మికుల కార్మిక నాయకుల చట్టాల పట్ల అవగాహన ఉండి కార్మికులకి సంస్థ నుంచి రావలసిన అనేక రకాల రాయితీలను కార్మికులకు తెలియజేయుటలో ముందు వరుసలో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఆర్ నారాయణ రావు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ శ్రీ సామ్యూల్ సుధాకర్ డీజీఎం పర్సనల్స్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఖీఆఎటఖీ, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురళి, జి.సుధాకర్, ఎం. శ్రావణ్ కుమార్ పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీస్ సిబ్బంది బి సుందర్ రావు, ఎన్.శ్రీనివాసరావు, .అనూష, ఏ. కళ్యాణి, జె. లవన్ కుమార్, సాగర్, రెహమాన్, రామల ప్రసాద్ చంద్రావతి పాల్గొన్నారు.

## వాలీబాల్ జిల్లా సోషల్ సెలక్షన్ కమిటీ సభ్యుడు సువర్ణ బాబు



**బోనకల్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** కొత్తగూడెం హౌసింగ్ బోర్డ్ కాలనీ క్రీడా ప్రాంగణంలో ఈరోజు 10-2-2023 కెసిర్ కప్ వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో టోర్నమెంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్వహించడం జరుగుతున్నది కావున ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రీడాకారులు అందరూ కొత్తగూడెంలో జరిగే వాలీబాల్ టోర్నమెంట్ను క్రీడాకారులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని బోనకల్ హెడ్ కానిస్టేబుల్ మరియు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ సభ్యులు సువర్ణ బాబు ప్రతి ఒక్క క్రీడాకారుడు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మధిర అభివృద్ధి కార్యక్రమమే మార్నింగ్ మధిర కార్యక్రమం

**– జిల్లా పరిషత్ చైర్మన్**



**మధిర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి కార్యక్ర మంలోని భాగంగా 15,16 వార్డులలో గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో పాల్గొని స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. సమస్యలు లేని మున్సిపాలిటీగా మధిరను తీర్చిదిద్దేందుకే గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమాన్ని మధిర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్న 30 కోట్ల రూపాయలు ఎలా ఉపయోగించాలి అనే విషయంపై వార్డుల సర్వే చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తెలియజేశారు.

## బోదకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



**మధిర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** మడుపల్లి బస్తీ దవాఖానా నందు మధిర మరియు చుట్టుపక్క గ్రామాలలో ఉన్నటువంటి సుమారు 35 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులకు అత్యవసరమైన కిట్టు, ఒక టవలు, బకెట్,సోపు, ఆయింట్మెంట్ మొదలగు వస్తువులు మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్స్ తొగరు వరలక్ష్మీ ఓంకార్, మేడికొండ కళ్యాణి కిరణ్, డాక్టర్ పృద్వి లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ భార్గవి, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వాయుపుత్ర వెంకటరెడ్డి, పుచ్చకాయల గాంధీ తదితరులు ఈ కార్యక్రమంలో కానీ హాజరయ్యారు.

# విద్యార్థులు లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పని చేయాలి

## – మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**
విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించేందుకు, నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు పట్టుదలగా, చిత్తశుద్ధితో పనిచేయాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వసుంధర ఒకేషనల్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తొలుత కళాశాల విద్యార్థులు, యాజమాన్యం తుమ్మల నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచి లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. కన్న తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చేలా చదువులో రాణించాలన్నారు. పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండు సంవత్సరాల కాల వ్యవధిలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అగ్ర భాగాన నిలిపానన్నారు. నెలకొండపల్లి కీర్తి ప్రతిష్టలను నలుదిశల వ్యాపింపజేసిన శ్రీరాముడి అపరభక్త గ్రేసరుడు భక్త రామదాసు జీవిత చరిత్ర కోసం నాలుగు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నేలకొండపల్లి డిగ్రీ, ఇంటర్ కళాశాల నూతన భవన నిర్మాణాలను చేపట్టి నేడు కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించానన్నారు. ప్రజల కోరిక మేరకు జాతీయ రహదారిని ఊరి బయట నుంచి రూట్ మార్చి ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా చేశానన్నారు. పాలేరు పాత కాలువ ఆధునీకరణ కోసం 70 కోట్ల రూపాయల నిధులు కేటాయించి లైనింగ్ చేయడంతో నేడు ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందించి రైతులు రెండు పంటలు పండించుకునేలా కృషి చేశానన్నారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం నీటిపారుదల సౌకర్యం కలిగిన నియోజకవర్గంగా నేడు పాలేరు అగ్రగామిగా నిలిచిందన్నారు. పాలేరు నియోజకవర్గంలో పేదరికం పారద్రోలేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేసినట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తి చేసి గోదావరి జలాలను పాలేరుకు అనుసంధానం చేస్తానని తద్వారా రానున్న నాలుగు ఏళ్లలో పాలేరు లాంటి నియోజకవర్గం మరొకటి ఉండద న్నారు. నాడు ఇచ్చిన మాట కోసం పెద్ద పాలేరుగా పని చేసి ఆదర్శంగా తీర్చిదిద్దానని, మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, బండి జగదీష్, జూకూరి గోపాలరావు, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, వేగినాటి లక్ష్మీనరసయ్య, కాసాని నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ ఈగ అనిల్ కుమార్, కొమ్మూరి నరేష్, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నామ పర్యటన



**ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో) :**
బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఈనెల 10వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా పర్యటిస్తారని ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఖమ్మం, వైరా, కొత్తగూడెం నియోజకవర్గాల్లో పర్యటించి, పలు శుభ కార్యక్రమాలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. ఇదే సందర్భంగా పలు కుటుంబాలను కూడా నామ పరామర్శిస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని నామ కోరారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న మూడు జిల్లాల వాలీబాల్ క్రీడలు..



**కరకగూడెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెంల మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నిర్వహిస్తున్న మూడు జిల్లాల స్థాయి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మహబూబాద్ జిల్లా వాలీబాల్ క్రీడలు మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానోత్సవం ఉన్నట్లు క్రీడ నిర్వాహకులు సమ్మక్క-సారలమ్మ దేవర బాల పోలబోయిన వెంకట నర్సయ్య,పోలెబోయిన గోపాల్ ములుగు జిల్లా ఇంచార్జ్,పోలెబోయిన, అనంద్,దీలిప్, నర్సింహరావు, సొవలం.కెశ్వరావు పోలెబోయిన రాజేంద్ర ప్రసాద్, సర్వేశ్వరావు,తెలిపారు. మొదటి బహుమతి 20వేల రూపాయలు ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు,తృతీయ బహుమతి 8000 రూపాయలు, చతుర్థ బహుమతి 5000వేల రూపాయలు ఇవ్వనున్నట్లు క్రీడ నిర్వాహకులు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్లో రైతులకు వ్యవసాయ కార్మికులకు మొండిచేయి..

## – సిపిఎం నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు

## – రైతు సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహణ..



**కొణిజర్ల, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):**
కొణిజర్ల మండలం, తనికెళ్ళ గ్రామంలో (గురువారం) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బడ్జెట్లో రైతులకు, వ్యవసాయ కార్మికులకు మొండి చేయి చూపించిందని రైతు సంఘం జిల్లా నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.ఈ వార్షిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్ద ఎత్తున కోతలు విధించి ఎరువులపై సబ్సిడీని యాభై వేల కోట్ల రూపాయలకు పైచిలుకు తగ్గించి వేసింది. ఇప్పటికే రైతుకు వ్యవసాయం పెనుబారంగా మారిన నేపథ్యంలో ఈ బడ్జెట్ మరింతగా రైతులను ఇబ్బందులు పాలు చేసే విధంగా ఉందని అన్నారు. అదేవిధంగా పత్తి పంటను ఇప్పటివరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసేది గత బడ్జెట్లలో పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసేది కానీ ఈ బడ్జెట్లో కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయింపులు చేయటం భవిష్యత్తులో సీసీఐ ద్వారా ప్రతి కొనుగోలు అనేది లేకుండా పోతుంది అనేది రైతు సోదరులు అర్థం చేసుకోవాలి. అంతేకాదు వ్యవసాయ పనులు రోజుల్లో వ్యవసాయ కార్మికులకు అండగా ఉపాధి హామీ పథకం ఉన్నది కానీ ఇప్పుడు ఉపాధి హామీకి కూడా పెద్ద ఎత్తున నిధులు కోత విధించడం మూలంగా వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోయేటటువంటి పరిస్థితి ఉంది. ఏది ఏమైనప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి బడ్జెట్ వల్ల గ్రామీణ ప్రజలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లేటటువంటి పరిస్థితి ఉన్నందున ఫిబ్రవరి 9వ తారీకును బ్లాక్ డే గా నిర్వహించాలని రైతు సంఘం భావించింది. అందులో భాగంగానే ఈరోజు మన మండలంలో తనికెళ్ళ, చిన్నగోపతి, చిన్న మునగాల, సింగరాయపాలెం తదితర గ్రామాల్లో రైతులు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో చల్లా నారాయణ, వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, దుర్గం రామలక్ష్ములు, వెంకన్న నాగులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- ఇండ్లు, ఇళ్లస్థలాలకు 5 లక్షల రూపాయలివ్వాలి
- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్



**ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని 9 న ఛలో హైదరాబాద్ సందర్భంగా ముందస్తుగా బుదవారం రాత్రి కెవిపిఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐన తనను ఇంటి వద్ద పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి తెల్లవార్లూ ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉంచుకొని అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గం అని నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో పేదల పక్షాన పోరాట ఆందోళన, నిరసన తెలియచేసే హక్కును ప్రభుత్వాలు హరించడం సరైనదికాదని అన్నారు. ఇప్పటికైన తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన చేసి తెలంగాణ రాష్టంలోని పేదలందరికి ఇండ్ల నిర్మాణం కోసం సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏరియా ఆసుపత్రిని మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేయాలి

## – గవర్నర్ తమిళ సైకి విజ్ఞప్తి



**భద్రాచలం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్ ) :**
రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు, సౌకర్యాలు అభివృద్ధి పరచుట, విసృత పరచుట, వైద్య విభాగంలోని వివిధ శాఖలలో అనుభవిజ్ఞులైన వైద్యులతో నేడు తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర్య రాజన్ , రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు మెడికెల్ దర్బార్ రాజ్ భవన్ లో నిర్వహించినారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్. కాంతారావు రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ద్వారా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఏరియా హాస్పిట భద్రాచలం 200 పడకల సామర్థ్యం ఉన్నదని, ఈ ఆసుపత్రి తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్గర్లోని గిరిజన ప్రాంతంకు మెడికెల్ హబ్, పని చేస్తుంది . దీనిని సూపర్ స్పెషాలిటీ మెడికల్ ఇన్స్టిట్యూట్ సెంట్రల్ హెల్త్ మిషన్ గాని, నుండి అభివృద్ధి పరిచి కొత్తగుడెం మెడికెల్ కాలేజికి అనుసంధానం చేయగలరని కోరినారు. దీనివలన అత్యంత వెనుకబడిన పేద ప్రజలకు, గిరిజనులకు ఆధునిక వైద్య సదుపాయాలు కల్పించవచ్చునని, వైద్య విద్యార్థులకు శిక్షణ మెరుగు పనని తెలిపినారు. అదే విధంగా తలసీమియా, సీకిల్ సేమియా వార్డు అభివృద్ధి చేసి, పూర్తి చేయుటకు అంధనవునిధులు సమకూర్చి, ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో అనుసంధానం చేయగలరని కోరినారు. మారుమూల గ్రామాలైన పూసుకుంట గోగులపూడి గ్రామాలను దత్తత తీసుకొని వ్యాధి నిర్మూలనకు అందిస్తున్న సహాయలకు డాక్టర్ సౌందర్య రాజన్ గౌవర్నర్ కి ధన్యవాదాలు తెలిపినారు. ఈ ప్రతిపాధనలకు సానుకూలంగా స్పందించి గిరిజన ప్రాంతంలో వైద్య సేవల , సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలంగాణ గవర్నర్ తమిళ సై తెలిపినారు.ఈ కార్యక్రమంత రాష్ట్ర మధన మోహన్, ఐఆర్ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు విజయ చంద్రా, వై సూర్య నారాయణ.. రాజారెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల దోపిడీపై ప్రజలు పోరాడండి

**– ఏసీడీ చార్జీల పేరుతో చేస్తున్న దోపిడినీ ప్రభుత్వం విరమించుకోవాలి**
**– ఎప్పుడు వస్తుందో తెలియని కరెంటు కోసం రైతులు మోటార్ల దగ్గరే పడిగాపులు**
**– వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఎటుపోయింది ?**
**– పత్రికా ప్రకటన విడుదల చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్) భద్రాద్రి కొత్తగూడెం –అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ**

**ఖమ్మం, ఫిబ్రవరి 9 (మనం బ్యూరో) :**
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయా..? ప్రభుత్వం విద్యు త్ సం స్థలనునడిపిం స్తుం దో అర్థం కాని పరిస్థితి దాపురించింది. నిజానికి ఒక్క విద్యుత్ రంగమే కాదు ఏ ప్రభుత్వరంగ సంస్థలను చూసినా ఇదే అనిపిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు చేయూతనిచ్చే భాధ్య తనుం చి పూర్తిగాతప్పు కొని ప్రజలపై భారం వేసి పాలన సాగిం చే కొత్త ఒరవడిలో పాలన సాగుతోంది. ఒక పక్క బహుళజాతీ కం పెనీలు, విదేశీ సంస్థలు, స్వదేశీ పెట్టుబడి, దళారీ సంస్థలకు పెద్ద ఎత్తున రాయితీలనుఇస్తూ వారిపల్లకీలను మోసే బాధ్య తలను ప్రభుత్వా లు నిస్సి గ్గుగా అమలుచేస్తున్నాయి. అసలు సామాన్యమానవుడు బ్రతికే పరిస్థితి లేనేలేదు. నిత్యం ప్రజలపై ఏదో ఒక రూపం లో పన్నులు, టాక్స్‌లుబలవంతంగా ప్రభుత్వాలు వసూలు చేస్తూనే ఉన్నాయి. సం క్షేమ పథకాల ఎంగిలి మెతుకులు విసిరేస్తూపేదలను భ్రమల్లో ఉంచి నిత్యం పేదలపై కానరాని భారం మోపి సామాన్యు డి నడ్డివిరుస్తున్నారు. పైగాతమది సం క్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. పేదల బతుకు అమ్మబోతేఅడవి కొనబోతే కొరివి అన్నట్లు తయారైంది.ఇప్ప టికే విద్యు త్ చార్జీలమూలంగా సామాన్యు డు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. రకరకాల చార్జీలపేరుతో, స్లాబుల పేరుతోయూనిట్ రేట్లు పెం చి దోపిడీ చేస్తున్న విద్యు త్ సం స్థలు కొత్తగా 'అడిషనల్ కన్జప్షన్ డిపాజిట్' (ఏ సి డి) ప్రజల దగ్గరి నుం చి వసూల్ చేస్తున్నా రు. అర్థం పర్థం లేని ప్రజలకు అర్థం కాని పద్దతుల్లో రకరకాల పేర్లతో ఈ వసూల్ ఎదేశ్చ గా సాగడం హేయమైన చర్య . రాష్ట్రం ఏర్ప డిన తర్వా త ఎన్న డూ లేనం త రికార్డ్ స్థాయిలో ఇటీవల కాలం లో విద్యు త్ చార్జీలు పెం చారు. గృ హ వినియోగదారులకు యూనిట్ కి 50 పైసలు, గృ హేతర వినియోగదారులకు యూనిట్ కి రూపాయి పెం చి బలవం తం గా ప్రజల దగ్గరనుం చి వసూల్ చేస్తున్నా రు. దీనికి తోడు అపరాద రుసుం పేరుతో మరొక దోపిడీకి ఈ సం స్థలు పూనుకుం టున్నా యి. సం క్షేమం పేరుతో ప్రభుత్వాలు అప్పు లు చేయడం వాటిని తీర్చేం దుకు తిరిగి ప్రజలపై భారం వేయడం చాలా దుర్మా ర్గం . విద్యు త్ సం స్థలు కొత్తగా తీసుకు వచ్చి న ఏసీడీ చార్జీలకు వ్య తిరేకం గా ప్రజలు పోరాడాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుం ది. విద్యు త్ సం స్థల దోపిడీకి వ్య తిరేకం గా ప్రజలు పోరాటాలకు సిద్దం కావాలి.

**– వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఏమైంది..?**
ఉమ్మ డి రాష్ట్రం లో కరెం టు కష్టాలు ప్రస్తుతం తెలం గాణలో కనిపిస్తున్నా యి. తెలం గాణ రాష్ట్రం సాధిస్తే అన్ని సమస్య లు తీరినట్లే అన్న కేసీఆర్ ప్రస్తుతం తెలం గాణాలో అమలవుతున్న కరెం టు కోతలకు ఏమి సమాధానం చెపుతాడో ప్రజలే ప్రశ్నిం చాలి. తెలం గాణాలో వ్య సాయం అం తా ఎక్కు వ విద్యు త్ మోటార్లపై ఆధారపడిఉం ది. రాష్ట్రం లో 27 లక్షల వ్య వసాయ కనెక్షన్లు, 5 లక్షలకు పైగా ట్రాన్స్ ఫార్మ ర్లు ఉన్నా యి. నిత్యం వ్య సాయానికి ఇచ్చే కరెం టు ఎప్పు డొస్తుం దో అర్థం కాక రైతన్న లు వారి మోటార్ల దగ్గర రాత్రి పగలు పడిగాపులు కాస్తున్నా రు. అధికారం కోసం కేసీఆర్ చెప్పి న మాటలు, ఇచ్చి న హామీలు అన్నీ డొల్ల అని తేలిపోయిం ది. ఒక పక్క తమ పం టచేలో రైతన్న లు విద్యు త్ కోసం ఎదురుచూడటం , మరో పక్క చాలీ చాలని కరెం టుతో తమ విద్యు త్ మోటర్లు కాలిపోయి, మరో వైపు నీరు సరిపోక పం టలు ఎం డిపోతున్న దయనీయ పరిస్థితుల్లో తెలం గాణా రైతాం గం తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టోం ది. 24 గం టల ఉచిత విద్యు త్ హామి ను తుం గలో తొక్కి న కేసీఆర్ బీఆర్ ఎస్ పార్టీ పై రైతన్న లు తిరగబడాల్సి నసమయం ఆసన్న మైం ది. వ్య సాయానికి సమయానుసారం విద్యుత్ కోసం రైతులు పోరాడాలని పిలుపునిస్తున్నామని కార్యదర్శి ఆజాద్ పేర్కొన్నారు.

# పినపాక ఏజెన్సీ గ్రామాల రోడ్లకు రూ. 2 కోట్ల 30 లక్షలు నిధులు

**– విప్ రేగా సారథ్యంలో ప్రగతి దిశగా పల్లెలు**
**– మరో నెల రోజుల్లో మండల వ్యాప్తంగా మట్టి రోడ్డు అనేది కనిపించదు**
**– పినపాక మండలం భారాస అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి**

**పినపాక, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**
ఫిబ్రవరి నెల చివరి కల్లా పినపాక మండలంలో గ్రామ గ్రామంలో వీధి వీధిలో సీసీ బీటి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని పినపాక మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులుపగడాల సతీష్ రెడ్డి తెలిపారు. గురువారం బయ్యారం క్రాస్ రోడ్ లోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పినపాక మండలంలోని మారుమూల గ్రామాల రోడ్ల కొరకు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు 2 కోట్ల 30 లక్షల రూపాయలను మంజూరు చేయించారన్నారు. నీళ్లు నిధులు నియామకాలు సంక్షేమం అభివృద్ధి అనే నినాదంతో పినపాక నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు సారద్యంలో రాష్ట్రంలోనే ముందు స్థానంలో నిలిచిందన్నారు. పినపాక మండలానికి ఫైర్ స్టేషన్ సైతం మంజూరు అయిందన్నారు. మరికొద్ది రోజుల్లో మండల వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అడుగడుగున రోడ్ల నిర్మాణం జరుగుతుందని, మట్టి రోడ్డు అనేది కనిపించదని అన్నారు. పినపాక మండలాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తూ, ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి నిరంతరం శ్రామికుడిలా కృషి చేస్తున్న విప్ రేగా కాంతారావుకు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ముఖ్యమంత్రి కేసీఆర్ కు పినపాక మండల ప్రజల తరఫున సతీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పినపాక మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ, పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవాని శంకర్, పిఏసిఎస్ చైర్మన్ రవి శేఖర్ వర్మ, వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, భారాస మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పటేల్ భద్రయ్య, రైతుబంధు అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, అమరారం ఎంపీటీసీ ఖాయం శేఖర్, అమరారం సర్పంచ్ మొగిలిపల్లి నరసింహారావు, జానంపేట సర్పంచ్ బాడిశ మహేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోంపల్లి తిరుపతి, పార్టీ మండల నాయకులు రాయల సత్యనారాయణ, గాండ్ల అశోక్, వారా నరసింహారావు, గుమ్మడి అశోక్, కోరం జంపయ్య తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలి

**– పిహెచ్సి వైద్యులు డా.పృథ్వి**

**మధిర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):**
మండల పరిధిలో పిహెచ్సి దెందుకూరు తరపున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమం ఖమ్మంపాడు రైతు వేదిక నందు శుక్రవారం ప్రారంభించారు. ఖమ్మంపాడు ప్రజలు 18 సంవత్సరాలు దాటిన వారు ఆధార్ కార్డు తీసుకొనివచ్చి కంటి పరీక్షలు చేయించుకొని కంటి అద్దాలు ఉచితంగా పొందాలి అని పొందాలని పిహెచ్ఎస్ వైద్యులు డాక్టర్ పృద్వి తెలియజేశారు.అదేవిదంగా ఈ కార్యక్రమంనకు కావలిసిన అన్ని సదుపాయాలు గ్రామ సర్పంచ్ దొండపాటి రూపేణమ్మ వెంకటేశ్వరావు , ఎంపీటీసీ సామినేని సురేష్ క్యాంపుకు కావలిసిన అన్ని ఏర్పాట్లు చేపిస్తున్నారు. ప్రజలు ఎక్కువ మంది ఈ క్యాంప్ వినియోగించుకొనే విధంగా ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి గ్రామంలో ఐకేపీ జిపి అంగన్వాడీ ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి ఈ క్యాంప్ విజయవంతం చేయాలి



అని సూచించారు. ఈ కార్యక్రమం లో హెచ్ఇఓ యస్ గోవింద్ ,హెచ్ఎస కొండయ్య, ఎఎన్ఎమ్ భారతి ,జిపి సెక్రటరీ లు.కిరణ్ కోట సునీత , ఏఈఓ మేఘన ,ఆశ కార్యకర్తలు ,జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర తహసీల్దార్ బదిలీ

**మధిర టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):**



మధిర తాసిల్దార్ గా నిధులు నిర్వహిస్తున్న రాళ్ల బండి రాంబాబు బదిలీ అయ్యారు.ఖమ్మం కలెక్టరేట్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్.

## సిపిఎం నాయకులు ముందస్తు అరెస్టు

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**



తెలంగాణ రాష్ట్రంలో ని పేదలందరికీ ఇల్లు ఇళ్లస్థలం సొంత జాగా ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు జరుగుతున్న చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా తిరుమలయపాలెం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను రైతు సంఘం మండల అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు సిపిఎం మండల సీనియర్ నాయకులు రావుల వెంకటరామిరెడ్డి సిఐటి మండల కార్యదర్శి వశ పొంగు వీరన్న కొమ్ము నాగేశ్వరరావు లను ముందుస్తుగా పోలీసులు అరెస్టు చేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ అరెస్టులతో ప్రజాసమస్యలు పరిష్కారం కావని గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని సొంత స్థానాల్లో ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**– కిష్టాపురంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన ఎంపీపీ గుమ్మడి గాంధీ**

**పినపాక, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :**



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుమ్మడి గాంధీ కోరారు. గురువారం కిష్టాపురం పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యున్నత నాణ్యత కల్గిన వైద్యం పైసా ఖర్చు లేకుండా అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. గ్రామాల్లో ఇంటింటి కంటి సర్వే చేపట్టామని, కంటి బాధితులంతా కంటి పరీక్ష శిబిరానికి వచ్చేలా స్థానిక ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఖాయం శేఖర్, సర్పంచ్ సుతారి సుశీల, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శృతి, ఉప సర్పంచ్ మొగిలిపల్లి రమాదేవి, నాగరాజు, నరసింహారావు, నరేష్, ఉండం బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో మహా అన్నదాన కార్యక్రమం

**మధిర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):**



సీనియర్ పాత్రికేయులు మువ్వా రామకృష్ణ చిన్న కుమారుడు మువ్వా సాయి పుట్టినరోజు సందర్భం గామధిర సాయి బాబా గుడిలో భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మువ్వా రామకృష్ణ కుటుంబంతోపాటు భక్తులు దేవిశెట్టి రంగారావు, నంబూరు శ్రీహరి,పల్లబోతుల ప్రసాద్, జర్నలిస్ట్ పసుపులేటి శ్రీనివాసరావు,కుర్ర అప్పారావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన..

**టిడిపి పినపాక నియోజకవర్గం నాయకులు చందా మధు..**





**కరకగూడెం:** తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తల్లి దశదినకర్మలకు పినపాక నియోజక వర్గం నాయకులు చందా మధు హాజరై చిత్రపటా నికి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తో సమావేశమై నియోజకవర్గంలో టిడిపి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తల్లినీ కోల్పోవడం అత్యంత బాధాకరమని వారి కుటుంబానికి ఆ దేవుడు అండ ఎప్పుడు ఉండాలని కోరుకుంటు న్నానని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం టిడిపి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

# అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్

**మహబూబాబాద్, ఇనుగుర్తి, ఫిబ్రవరి 9 (మనం ప్రతినిధి):** 86–87 పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో పునరుద్ధరించిన అంగన్వాడీ కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ శశాంక గురువారం ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు.అనంతరం ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ప్రాచీన ఆనవాళ్లతో చరిత్ర గల ఇనుగుర్తి దాతల సహకారంతో అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతున్న దన్నారు.అమ్మా నాన్న ఫౌండేషన్ అల్పాహారం అందించడం, వద్దిరాజు కుటుంబీకులు గ్రామాభివృద్ధి కి కృషి చేయడం, ఒరుగంటి నర్సయ్య కుమారులు, పూర్వ విద్యార్థుల దాతల సహకారంతో దినదినాభి వృద్ధిచెందుతున్న ఇనుగుర్తి ఐక్యతకు నిదర్శనమన్నారు. క్రీడలకు ఈప్రాంతం ఆసక్తి చూపుతున్నందున విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉత్తమ ఫలితాలతో అత్యున్నత స్థానం చేరుకోవాలన్నారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భావి భవిష్యత్తు కు మార్గ నిర్దేశనం చేసుకోవాలన్నారు.మనఊరు.. మనబడి అభివృద్ధి పనులు క్రింద సుమారు 70లక్షల మంజూరు పనులు ఇనుగుర్తికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థులు సహకరించి పనులు వేగవంతం గా చేయించాలన్నారు.వేయింగ్ మిషన్ లు అందించిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎనిమియా లోపం లేకుండా కృషిచేయాలన్నారు.అంతకుముందు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించి టాపర్ గా నిలిచిన భూక్య అనిల్,చిన్నల స్రవంతి లను అభినందించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో





జిల్లా సంక్షేమాధికారి నర్మద, సి.డి.పి.ఓ.డెబోరా, వద్దిరాజు దేవేందర్ , పింగళి రజిత, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఎంపిటిసి రజని కుమార్, కిషన్, పూర్వ విద్యార్థులు శ్రీనివాసరెడ్డి, సాంబయ్య, తహశీల్దార్ ఆబిద్ అలీ,ఎంపిడిఓ రవీందర్,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తుదారులకు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## – సమాచార శాఖ కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్.

**మహబూబాబాద్, ఫిబ్రవరి 9 (మనం ప్రతినిధి):** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమాచార హక్కు చట్టం ప్రకారం నమోదైన పలు కేసులకు సంబంధించిన ధరఖాస్తులను పరిశీలిస్తూ శాఖల వారీగా సంబంధిత అధికారులను సమాచారహక్కు చట్టం ప్రకారం సమాచారం అందించడానికు విధులు సవ్యంగా నిర్వర్తించాలని గురువారంనాడు రాష్ట్ర సమాచార కమిషనర్ డా.గుగులోతు శంకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. సమాచార శాఖ ఆదేశాలను తూచాతప్పకుండా పాటించి దరఖాస్తు దారులకు ఖచ్చితంగా సమాచారం అందించాలని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రతి ఒక్క అధికారి భాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ఏ సమస్యకైనా సమాచారాన్ని చట్టం ప్రకారం ఇవ్వకపోయినట్లయితే వ్రాత పూర్వకంగా ఏ రూల్ ప్రకారం ఇవ్వాలేదనేది తెలుపాలని అన్నారు. సమాచార శాఖ ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే దానికి తగిన విధంగా చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్క ఉద్యోగి సేవాభావం,భాధ్యతాయుతంగానిబద్ధతతో,అంకిత భావంతో పని చేసి ప్రజలకు సాధ్యమైనంత సమాచారాన్ని ఇవ్వగలగాలన్నదే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

# పాకాల ఏటికి శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలి

## – గార్ల మండల వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్

**గార్ల, ఫిబ్రవరి 9 (మనం ప్రతినిధి):** పాకాల ఏటికి శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలని గార్ల మండల వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.గురువారంనాడు పాకాల ఏటికి శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ సిపిఐ గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో పాకాల యేటి వద్ద రైతాంగంతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గార్ల మండల వైస్ ఎంపీపీ కట్టెభోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గార్ల పాకాల యేటిలో నీటి నిల్వాలు రోజురోజుకూ అడుగంటి పోవడంతో పాకాల ఏటి పరివాహక ప్రాంతాల్లో యాసంగి వరిపంటలు ఎండిపోయే దశకి చేరుకున్నాయని అన్నారు.పిబ్రవరి నెలలోనే ఏరు పూర్తిగా ఎండిపోడం వలన యాసంగి వరిపంట వేసిన రైతాంగం ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సేద్యం చేస్తున్న రైతాంగం ఈ సంవత్సరం ఎక్కువ వర్షాలు కురవడం వలన శ్రీరాంసాగర్ సాగర్ నీటిని వదులతారనే ఆశతో యాసంగి వరిపంటలు




వేయడం జరిగిందన్నారు.పాకాల ఏటి పరివాహక ప్రాంతంలో సుమారు మూడువేల ఎకరాల్లో రైతులు వరి పంటని సాగు చేస్తున్నారని అన్నారు.వరిపంట పూర్తిగా ఎండిపోక ముందే శ్రీరాంసాగర్ నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న,మాగం లోకేష్,దార్ల నాగేష్,గుండా సుదాకార్ రెడ్డి,సింగు రమేష్,సైదులు,బద్రు, యశ్వంత్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

మనం
మహబూబాబాద్

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## – అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య

**తొర్రూరు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య లు అన్నారు. గురువారం మండలంలోని అమ్మాపురం రైతు వేదికలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ యాకయ్య, ఎంపీటీసీ ఉప్పలయ్య లు సందర్శించి, మహిళలు నేర్చుకుంటున్న కుట్టు మిషన్ శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాడుతుందని, మహిళలు ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండి, స్వతహాగా ఎదగడం అనేది చాలా ముఖ్యమన్నారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణను పూర్తిస్థాయిలో నేర్చుకొని, సొంతంగా ఉపాధి పొందుతూ...కుటుంబం మరియు సమాజంలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఇంకెవరైనా కుట్టు మిషన్ శిక్షణను నేర్చుకోవాలని ఆసక్తి గల మహిళలు ఉన్నట్లయితే వారికి రెండో విడతలో అవకాశం కల్పిస్తారని, కావున మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎర్రబెల్లి ట్రస్టు సహకారంతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ ట్రైలర్ కొత్తూరు సరస్వతి, గ్రామ సమాఖ్య సంఘాల అధ్యక్షురాలు, వివోఏలు మాధవి, మమత, రాధిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పీసీసీ చీఫ్‌పై నిరసన సెగ

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన హాత్ సే హాత్ జోడి కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలపై నేడు నెహ్రూ సెంటర్లో బారాస కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు ఒక ఎంపీ హోదాలో ఉండి పీసీసీ చీఫ్ అయిన రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను అంచిత వ్యాఖ్యలతో ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం పట్ల బారసా కార్యకర్తలు మరియు ముఖ్య ప్రతినిధులు రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఎంపీ రేవంత్ రెడ్డి ఇలా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మరల ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మానుకోట రాళ్ల దెబ్బల దెబ్బల రుచి చూడాల్సి వస్తుంది అని నునావాత్ ప్రియాంకా హెచ్చరించారు. పార్టీలో ఉంటూ బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన ఒక నాయకుడు ఇలా మాట్లాడడం సరికాదని బారాస ముఖ్య సభ్యులు యార్ల మురళీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, బారాస ముఖ్య నేతలు ఎండి ఫరీద్ ,ప్రియాంక ,తెల్లా శ్రీనివాస్, నాయని రంజిత్ ,గుండా పోతురాజు, మందుల రవి ,కంపాటి ఉప్పలయ్య ,యర్ల మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

**పెద్దవంగర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** పేదింటి ఆడపిల్లల మేనమామ కట్నంగా కెసిఆర్ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్ అందించారు, గురువారం రోజున మండలం లోని గంట్లకుంట గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గ్రామంలోని రావుల యాదమ్మ మరియు చింతకింది దుర్గమ్మలకు లక్ష 116 వేల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించారు, ఈ కార్యక్రమంలో ఆర్ఐ లష్కర్, కారోబార్ పాల వెంకటస్వాములు, వీఆర్ఏ గొప్ప శ్రీనివాస్, రావుల అంజయ్య, చింతకింది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) 3వ రాష్ట్ర మహాసభలు

### – హిందుత్వ, బ్రాహ్మణీయ ఫాసిజానికి వ్యతిరేకంగా, పోడు భూముల పట్టాల కోసం పోరాడుదాం
### – పీఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి. సంధ్య పిలుపు



**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** ప్రగతిశీల మహిళాసంఘం (పిఓడబ్లూ) 3 వ రాష్ట్ర మహాసభలు 7, 8 తేదీలలో విజయ వంతంగా ముగిసాయి. ఈ మహాసభలు విజయ వంతంగా జరగడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సంధర్భంగా కామ్రేడ్ వి. సంధ్య మహాసభల విశేషాలు తెలుపుతూ... ఆదివాసీలు తరతరాలుగా దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని, ఈనాడు తెలంగాణలో వాళ్ళు చేస్తున్న పోరాటాలు మొత్తం సమాజానికి మార్గం చూపుతాయని భావిస్తున్నామని చెప్పారు. అడవులను కబ్జా చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు అటవీ హక్కుల చట్టాన్ని మోడి ప్రభుత్వం మార్చి వేస్తున్నదని, కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములను బలవంతంగా గుంజు కుంటున్నదని, బడా పారిశ్రామిక వేత్తల కోసం మహిళలు,ఆదివాసీలపై అత్యంత పాశవికంగా దాడి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెటనే ఆదివాసీ జాయింట్ పట్టాలివ్వాలని, అప్పుడివరకు హరిత హారం మొక్కలు నాటనివ్వవద్దని పిలుపునిచ్చారు. విప్లవ పోరాటాలలో చింతా లక్ష్మి, సుశేనా, రంగవల్లి, లలితక్క,శాంతక్క, సుజాతక్క తదితరులు అమరత్వం పొందారని అమరులు చూపిన బాటలో ఆదివాసీల హక్కులకోసం పోరాడాలని ఈ మహాసభలలో నిర్ణయించుకున్నామని సంధ్య చెప్పారు.

**పి.ఓ.డబ్ల్యుఅధ్యక్ష, కార్యదర్శులుగా వి. సంధ్య, బి.సుభద్ర ఎన్నిక** : ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర మూడో మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.

అధ్యక్షులుగా కామ్రేడ్ వి. సంధ్య. ఉపాధ్యక్షులుగా ఎం.సరళ ఆగబోయిన నర్సక్క,ప్రధానకార్యదర్శిగా.ఆ.సుభద్ర సహాయ కార్యదర్శిగా ఊకే పద్మ,ఏ. నిర్మల,కోశాధికారిగా సుగుణతోపాటు 25 మంది కార్యవర్గ సభ్యులను మహాసభ ఎన్నిక చేయటం జరిగింది.

మహాసభలలో దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.

– పురుషాధిపత్యం, అసమానతలు, వివక్షతలకు వ్యతిరేకంగా, స్త్రీ–పురుష సమానత్వంకై పోరాడాలని మహాసభ తీర్మానించింది.

– పోడు భూములు సాగుచేస్తున్న ఆదివాసీలపై, మహిళలపై ఫారెస్టు,పోలీసులు సాగిస్తున్న దాడులు,అమానవీయ చర్యలను ఆపివేయాలని, ఏజెన్సీలో జరుగుతున్న ఘర్షణలకు కేసీఆర్ ప్రభుత్వం బాద్యత వహించాలనీ,ఆదివాసీ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఫారెస్టు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ...

పోడు భూములకు ఎఫ్.ఆర్.ఏ. చట్టం ప్రకారం పట్టాలివ్వాలని మహాసభ డిమాండ్ చేసింది.

శతాబ్దాల చరిత్ర కలిగిన మహబూబాబాద్ జిల్లా దొరవారి తిమ్మాపురం ఆదివాసీ గ్రామాన్ని తరళించటానికి ప్రభుత్వాధికారులు చేస్తున్న ప్రయత్నాలను మహాసభ తీవ్రంగా ఖండించింది.తరళింపు ప్రయత్నాలను విరమించుకొని ఆగ్రామానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేస్తున్నది.

– సమాజంలో స్త్రీల పట్ల వివక్ష కొన సాగుతున్నది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో, వివిధ పనుల్లో వున్న స్త్రీ–పురు షుల మధ్య వేతనాలలో తేడాలున్నాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ సమాన, కనీస వేతనాలు అమలుచేయాలని తీర్మానం జరిగింది.

– బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులు హిందుత్వ బ్రాహ్మణీయ ఆధిపత్యాన్ని, ఫాసిజాన్ని అమలు చేసేందుకు చర్యలను దేశంలో, రాష్ట్రంలో మహిళలపై తిరోగమన భావజాలం రుద్దుతున్నారని ఫలితంగా స్త్రీలపై దాడులు,అత్యాచారాలు, వేధింపులు,హత్యలు జరిగుతున్నాయి. పరువు హత్యలు, లవ్'జీహాదీ, ఘర్ వాపసీ పేరున సాగుతున్న దాడుల పై పోరాడాలని సభ తీర్మానించింది. ప్రెస్ మీట్ లో పాల్గొన్నవారు యం.సరళ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆగబోయిన నర్సక్క,సహాయ కార్యదర్శి ఊకె పద్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జు క్రిష్ణవేణి,చిన్నం లక్ష్మీ, జిల్లా నాయకురాలు శివ్వారపు శారద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొర్రూర్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** పీ ఆర్ టీ యూటీ ఎస్ (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ) 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రం లోని సంఘ కార్యాలయంలో పీ ఆర్ టీ యూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పీ ఆర్ టీ యూ మండల అధ్యక్షుడు జినుగ విప్లవ్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘ అభివృద్ధికి కృషి చేసిన విశ్రాంత (రిటైర్డ్ ) ఉపాధ్యాయులు కొల్లవజ్జల సోమయ్య మరియు పులి వెంకట సోములు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పీ ఆర్ టీ యూ సంఘం ఆవిర్భావం నుండి ఉపాధ్యాయ ల కు సంబంధించిన అనేక సమస్యలను సాధించామని, పీ ఆర్ టీ యూ సంఘం గత 52 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల యొక్క సమస్యలు పరిష్కరిస్తూ ఉపాధ్యాయుల ఆశీస్సులు పొంది మేటైన సంఘంగా నిలిచిందని, ముందుగా చెప్పి జీవోలు తెచ్చిన ఏకైక సంఘం పిఆర్టియు మాత్రమే నని, నిన్నటికి నిన్న పి ఆర్ సి 30% ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు తీసుకువస్తేనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడుగుతామని ఛాలెంజ్ చేసి బదిలీలు పదోన్నతులు తీసుకువచ్చాము అని,ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. పి ఈ టీ పండిట్ ఉపాధ్యాయుల సమస్యను త్వరలో పరిష్కరింప చేస్తామని హామీ ఇచ్చారు. సిపిఎస్ ఉపాధ్యాయులకు అండగా ఉండి సీపీఎస్ అబాలిష్ చేయిస్తామని తెలిపినారు. 317 జీవో ద్వారా స్థానికులు స్థానికేతరులు అయిన సందర్భంగా భవిష్యత్తులో ఖాళీల ద్వారా వారిని సొంత జిల్లాకు తీసుకురావడానికి సంఘం ఎల్లవేళలా ముందుంటుందని తెలియజేశారు. బడ్జెట్ సమావేశంలో ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత కొరకై హెల్త్ కార్డు సమస్యను పొందుపరిచారని త్వరలో మంచి ఈ .హెచ్ . ఎస్ పథకం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమమం లో మండల శాఖ ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం, గెజెటెడ్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణు మాధవ రెడ్డి, రాష్ట్ర బాద్యులు చీకటి వెంకన్న, దుబ్బాక శ్రీధర్ రెడ్డి, భూసాని సోమయ్య,పెరుమాండ్ల రమేష్, అక్కిరెడ్డి జయపాల్ రెడ్డి, కొండం వసుందర్, ఎర్ర నర్సిరెడ్డి, లంకల యాదవ రెడ్డి రాయిపెల్లి యాకయ్య, ,పరీదుల వెంకటేశ్వర్లు,.నాగయ్య,, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు కృషి చేయాలి

### – ఆర్డీఓ ఎల్ .రమేష్
### – ఘనంగా శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కళాశాల వీడ్కోలు వేడుక




**తొర్రూరు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచు కొని ప్రణాళికా బద్ధంగా లక్ష్యసాధనకు కృషి చేయాలని ఆర్డీఓ ఎల్ .రమేష్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జె. రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో ప్రసంగించారు. జీవిత లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగితేనే ఆశించిన గమ్యాన్ని చేరుకుంటారని తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను చేరవచ్చన్నారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ను పెంపొందించు కోవాలని సూచించారు. చిన్నతనం నుంచి విద్యార్థులు దేశభక్తిని, సామాజిక సేవాభావాన్ని అలవర్చు కోవడం వల్ల దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. విద్యార్థుల భవితవ్యంపై గురువుల ప్రభావం ఎంతో ఉంటుందని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులదేనని చెప్పారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. వీడ్కోలు పొందిన సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను వివరించారు. చివరగా తోటి స్నేహితులు, పాఠాలు చెప్పిన గురువులతో ఫోటోలు దిగి జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు సాగర్, శ్రీనివాస్, ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైన మండపం, ముఖద్వారం.



**గార్ల, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం మద్రి గూడెం సమీపంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మండపం, ముఖ ద్వారాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి ప్రారంబోత్సవానికి సిద్దం చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 15వ తేదీన నూతనంగా నిర్మించిన మండపం, ముఖద్వారం ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వేట మార్గం ఈ ప్రాంతానికి వచ్చి శిలాప్రవేశం చేసినట్లు చారిత్రక ఆధారాల వల్ల వెల్లడి అవుతుంది. ఆలయంలో మండపం ముఖద్వారం నిర్మాణానికి అమెరికా లో స్థిరపడిన గార్ల మండలం రాంపురం గ్రామానికి చెందిన పులి గోపాల్ రెడ్డి – ప్రమీలా దంపతులు కోటి ఐదు లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించగా ఎంతో సర్వాంగ సుందరంగా మండపాన్ని, ముఖద్వారాన్ని నిర్మాణం చేశారు.ఫిబ్రవరి 12వ శ్రీ విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పున్యా స్వాదీనం, 13న ఆగ్ని మధనం, నవకలశాభికము, 14న ఫల పుష్ప ధ్యాన శేయ్యాధివానము, 15వ తేదీన ఉదయం 9–24 గంటలకు ప్రత్యేక పూజలుంటాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# నేటి బిజెపి కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయండి : జశ్వంత్ ఠాగూర్



**గార్ల, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** నేటి ఉదయం 10 గంటలకు గార్ల మండల కేంద్రం నెహ్రూ సెంటర్ నందు జరిగే బిజెపి మొదటి కార్నర్ మీటింగ్ ని విజయవంతం చేయాలని గురువారంనాడు గార్ల మండల బిజెపి అధ్యక్షుడు జశ్వంత్ ఠాగూర్ ఓ ప్రకటన ద్వారా కోరారు. ఈ కార్నర్ సమావేశానికి రాష్ట్ర ,జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు వస్తున్నందున గార్ల మండల భారతీయ జనతా పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త, అభిమానులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు.

# శక్తి ధర్ కంపెనీ వారి విఘ్నేష్ వెరైటీ మిరప విత్తనాలు రైతు ఇంటి కాసుల పంట

**గార్ల, ఫిబ్రవరి 9 (మనం ప్రతినిధి ):** శక్తి ధర్ కంపెనీ వారి విఘ్నేష్ వెరైటీ మిరప విత్తనాలు వాడిన రైతుల ఇంట కాసుల పంట పండుతున్నదని ఆ కంపెనీ ఆర్ఎం బోడ అనిల్ పేర్కొన్నారు. గురువారంనాడు గార్ల మండల పరిధిలోని ఆంగోత్ తండ గ్రామంలోని ఏ.గోగ్యా మిరప పంట చేలలో శక్తి ధర్ వారి విఘ్నేష్ వెరైటీ మిరప పంట ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కంపెనీ యాజమాన్యం ఈ రకం మిరప పంట గురించి రైతును అడగగా ప్రస్తుతం మిరప పంటలో వస్తున్న నల్ల తామర పురుగు, వేరుకుళ్ళను మరియు వైరస్ తెగుళ్లను బాగా తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందని రైతు తెలిపారు. ఈ విఘ్నేష్ వెరైటీ మిరప విత్తన రకం గురుంచి తెలుసుకొన్న రైతు ఈ సంవత్సరం 3 ఏకరాలలో ఈ విత్తనం సాగు చేయడం జరిగిందని ఇతర హైబ్రిడ్ మిరప రకాల కంటే ఈ విత్తనం చాలా బాగున్నదని ఎకారాకు 35 నుండి 40 క్వింటాల మిరప దిగుబడి వచ్చిందని రైతు గోగ్యా తెలిపారు.వచ్చే సంవత్సరం కూడా ఈ హైబ్రిడ్ రకం విత్తనమే వేస్తామని పరిసర ప్రాంత రైతులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమానికి రైతులు పాల్గొని విఘ్నేష్ వెరైటీ మిరప విత్తనాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. వచ్చే సంవత్సరం పంట చూసిన వారు తోటి రైతుల కు కూడా ఈ విత్తనం సామర్థ్యం గురుంచి తెలిపి ఎక్కువ మంది రైతులు సాగు చేసేలా చూస్తామని తమ అభిప్రాయాన్ని





తెలిపారు. ఈ కార్యక్రమం లో కంపెనీ ఆర్ఎం బోడ అనిల్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 ప్రొపరేటర్ మాలోత్ గిరి(రమేష్) రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహానికి మహోత్సవానికి హాజరైన ప్రెస్ క్లబ్ సభ్యులు

**పెద్దవంగర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** నూతన వధూవరులను పెద్దవంగర ప్రెస్ క్లబ్ సభ్యులు ఆశీర్వదించారు, గురువారం రోజున మండల ఎంపీడీవో ఆఫీస్ నందు అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న చీకటాయపాలెం గ్రామానికి చెందిన బూర్గుల అనిల్మౌనిక ల వివాహ మహోత్సవానికి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు గుల్లపల్లి సదానందం, ప్రధాన కార్యదర్శి పానుగోతు బాలాజీ, ఉపాధ్యక్షులు జాటోత్ సుధాకర్, తులసి వేణు, కోశాధికారి కుమ్మరి రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులు సుదగాని యాకన్న, రాయారపు రాజు, యాసారపు భాస్కర్, చింతల ఐలయ్య, జలగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## – వరంగల్ డివిజన్ సూపరిండెంట్ నరసింహస్వామి

**పెద్దవంగర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** ఉత్తమ సేవలందించే తపాల శాఖ సౌకర్యాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వరంగల్ డివిజన్ సూపరిండెంట్ నరసింహస్వామి అన్నారు, గురువారం రోజున పెద్దవంగర మండల కేంద్రంలో గల పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి అక్కడ



బీపీఎం లతో మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ అన్నింటిలో ప్రతి ఒక్కరూ ఖాతాలు తెరిచే విధంగా ప్రజలందరినీ చైతన్యవంతులను చేయాలని అందుకోసం పోస్ట్ ఆఫీస్ అధికారులందరూ తమ వంతు బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు, ఈ సందర్భంగా వచ్చినటువంటి వరంగల్ డివిజన్ సూపరిండెంట్ నరసింహస్వామికి పోస్ట్ ఆఫీస్ తరపున శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఐపీఓ ఎల్ సైదా, ఎస్పిఎం వై యుగంధర్ రెడ్డి, చౌహాన్, చైతన్య, ఎండి ముజీబుద్దిన్, భద్రయ్య చారి తదితరులు ఉన్నారు.

# పీఆర్టీయూ జెండా ఆవిష్కరణ

## – ఉద్యోగుల సమస్యల పరిష్కారంకై నిరంతర పోరాటం – గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి

**పెద్దవంగర, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** పిఆర్టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధ్యక్షులు గొట్టిముక్కుల శ్రీనివాసరెడ్డి జెండాను ఆవిష్కరించారు, గురువారం రోజున మండలంలోని విద్యా వనరుల భవనం నందు పి వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు సామల యాదగిరి జన్మదినం సందర్భంగా జెండా ఆవిష్క రించారు, ఈ సందర్భంగా అధ్యక్షులు గొట్టుముక్కల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్, సమస్యలపై పోరాడిన ఏకైక సంఘం పిఆర్టియు అని కొనియాడారు, రానున్న కాలంలో కూడా ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు, ప్రతి సమస్యలో ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించడంలో పిఆర్టియు గణనీయమైన పాత్ర వహించిందని కొనియాడారు, ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు చెన్నోజు విజయ్ కుమార్ ను





ఘనంగా శాలువా, పూల మాలతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్ కుమార్ రాష్ట్ర బాధ్యులు సోమయ్య, ప్రభాకర్ రెడ్డి జిల్లా బాధ్యులు యాకూబ్ పాషా, అంజయ్య, వెలిదే సురేష్ కుమార్, మండల బాధ్యులు రవి, రాజేష్ మరియు శ్రీధర్, హైమా, కవిరాజు, ప్రదీప్, రవికుమార్ సిఆర్పిలు సంతోష్, రమ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విధివిధానాల ఖరారుకు డిమాండ్

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఏకకాలంలో స్థలాలు ఇవ్వాలి..

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 9(మనం న్యూస్):** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విధివిధానాలు ఖరారు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండలరావు, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులందరికి ఏకకాలంలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో గురువారం నిర్వహించిన యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం పూనుకోవడం హర్షనీయమని జిల్లా కమిటీ అభిప్రాయపడింది. ఈ మేరకు కృషిచేసిన ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ డిపిఆర్ఓ గౌస్ పాషా లకు సమావేశం కృతజ్ఞతలు తెలిపింది జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం పోరాడిన సిపిఐ (ఎం) జిల్లా కమిటీ, రాష్ట్ర మహాసభలలో తీర్మానం చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘానికి సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారంగా నెల రోజుల లోపులోనే పట్టాల పంపిణీకి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుండడం విశేషమని పేర్కొన్నారు. ముందుగా ఇళ్ల పట్టాలకు సంబంధించిన విధివిధానాలపై స్పష్టతనిస్తే జర్నలిస్టుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసిన వారవుతారని తెలిపారు.



జర్నలిస్టులపై కేంద్ర ప్రభుత్వం దాడులు చేయిస్తుండడాన్ని సమావేశం ఖండించింది. హత్రాసులో దళిత బాలికను చెరిచి చంపిన అమానవీయ దాడిపై రిపోర్టింగ్ చేయడమే జర్నలిస్టు సిద్ధిఖీ కప్పన్ నేరమైందన్నారు. ఉపా చట్టం కింద దాదాపు రెండేళ్ల పాటు జైల్లో మగ్గిన సిద్ధిఖీ కప్పన్ ఇటీవల విడుదలవడం హర్షనీయమన్నారు. క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా తన పోరాటం కొనసాగుతుందని కప్పన్ ప్రకటించడం విశేషం అన్నారు. ప్రశ్నించిన జర్నలిస్టులను కేంద్రం క్రూరమైన చట్టాలు పేరుతో అరెస్టు చేయడం సహేతుకం కాదన్నారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు విష్ణు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, సీహెచ్ నారాయణ, కోట రవికుమార్, శ్రీధర్, కె. శివారెడ్డి, నాగుల్ మీరా పాల్గొన్నారు.

# కుటుంబ పాలన రోజులు దగ్గరపడ్డాయి

(మొదటి పేజీ తరువాయి)

పెద్దుతన్న పత్తి మిర్చి రైతులు ఆర్తికంగా నలిగి పోతున్నారన్నారు. మానుకోట జిల్లాలో గిరిజనుల భూములు అన్యాక్రంతం అవుతున్నాయని, మానుకోట ఎంపీ, ఎమ్మెల్యే లంబాడీల భూములు కబ్జా చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే బెల్లం దందా, బియ్యం దందా, ఇసుక దందా చేస్తు అక్రమార్జన చేస్తున్నారని ఆరోపించారు. మండుటెండలో సైతం తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అటవీ ప్రాంతంలో గిరిజన, ఆదివాసులకు కాంగ్రెస్ అధికారంలోకి 2006లో 10లక్షల ఎకరాల పంపిణీ చేశరని, అసైన్డ్, పోడు భూములు కలిపి దాదాపుగా 35 లక్షల ఎకరాల భూములను కాంగ్రెస్ పంచిందన్నారు. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసి అధికారాన్ని పదిలం చేసుకోవాడం కోసం కులాల,మతాల మధ్య మోడీ ప్రభుత్వం చిచ్చు పెడుతుంటే..దేశ సమగ్రత కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర ను చేపట్టారన్నారు. రాహుల్ యాత్రను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో యాత్ర ను చేపట్టామన్నారు. కేసీ ఆర్ కుటుంబం రాష్టాన్ని దోచుకుంటూ పోతుంటే ఇక్కడ ఎమ్మెల్యే కుటుంబం దొచుకుంటుందన్నారు. నియోజకర్గంలో డబుల్ బెడ్రం ఇల్లు మొండి గోడలు దర్శనం ఇస్తున్నాయని, విద్య లో నియోజక వర్గం వెనుక బడి ఉందన్నారు. తెలంగాణ ప్రజల సొమ్ము తో నిర్మించిన ప్రగతి భవన్ లో ఎందుకు ప్రవేశం లేదో చెప్పాలన్నారు. ప్రగతి భవన్ నీ బద్దలు కొట్టి పేద విద్యార్థుల విజ్ఞాన కేంద్రంగా మారుస్తామన్నారు. కురవి వీర భద్రుదికి నఖిలి మీసాలు పెట్టి దేవుడ్ని కూడా మోసం చేసిన ఘనత ముఖ్యమంత్రి కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకుడు బెల్లయ్య నాయక్, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, మాజీ మంత్రి రాజయ్య, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేంనరేందర్ రెడ్డి, డోర్నకల్ ఇన్చార్జి జాటోత్ రాంచంద్రు నాయక్, జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డి, జిల్లా నాయకురాలు రాధా బాయి, నియోజకర్గ బాధ్యులు మాలోత్ నెహ్రూనాయక్, కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజ్, నాయకులు ఐలమల్లు, రవి, అజీజ్, సోమ్లా తండా సర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.